01 page 25_01 page 25.qxd 24-03-2026 PM 10:43 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
25 మార్చి 2026 బుధవారం పేజీలు 4

ఎలక్టర్ల మ్యాపింగ్.. వేగవంతం చేయాలి

: ఆదోని, పాణ్యం, కర్నూలు నియోజకవర్గాల్లో అలసత్వం
: క్లెయిమ్స్, డెమోగ్రాఫిక్ కరెక్షన్‌లను త్వరితగతిన పరిష్కరించాలి

కర్నూలు, మార్చి 24, ప్రభాతవార్త :
ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి ఎలక్టర్ల మ్యాపింగ్ అంశంపై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని, పాణ్యం, కర్నూలు నియోజకవర్గాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత నియోజకవర్గాల తహసిల్దార్లు, బిఎల్ఓలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. అలాగే ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాలు మ్యాపింగ్‌లో మెరుగైన పురోగతి సాధించాయని తెలిపారు. మిగిలిన నియోజకవర్గాలు కూడా అదే విధంగా పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. క్లెయిమ్స్, డెమోగ్రాఫిక్ కరెక్షన్‌లకు సంబంధించిన అభ్యర్థనలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అకాల భారీ.. వర్షం..!

: నేల ఒరిగిన విద్యుత్ స్తంభాలు
: పిడుగులు.. భారీ ఈదురు గాలులతో అతలాకుతలం
: రైతన్న కష్టానికి కన్నెర చేస్తున్న ప్రకృతి
: ఆత్మకూరు రోడ్లపై ప్రవహిస్తున్న వర్షపునీరు



ఆత్మకూరు మార్చి 24 ప్రభాతవార్త :
మంగళవారం ఆత్మకూరు ప్రాంతంలో అకాల భారీ వర్షానికి పిడుగులు ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి అపార నష్టం వాటిల్లి ప్రజలకు భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కనిపించింది ఒకవైపు వేడి ఉష్ణోగ్రతతో తల్లడిల్లి పోతున్న ప్రజలకు అకాల వర్షం చల్లటి వాతావరణం నెలకొంది ఆత్మకూరు పట్టణంలో అప్పల రావు వీధి సమీపంలో విద్యుత్ స్తంభం ఈదురు గాలులకు నేల ఒరిగి విద్యుత్ తీగలు ఆ ప్రాంతమంతా చిన్న భిన్నంగా మారింది రాత్రి అంతా ఆ కాలనీ ప్రజలు చీకట్లోనే నెలకొంది పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై వర్షపు నీరు అధికంగా నిలవడంతో రాకపోకలకు వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు గౌడు సెంటర్లో రోడ్డుపై వర్షపు నీరు నిలిచి వాహనాదారులకు పాదాచార్లకు వర్షపు నీటిలోని తిరగాల్సి వచ్చింది ఈ వర్షానికి రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంట వరి జొన్న తో పాటు ఇతర పంటలు నేల ఒరిగాయి అపార నష్టం జరిగిన అకాల వర్షానికి ప్రకృతి రైతన్నకు కనేర చేయడంతో రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని చెప్పవచ్చు అకాల వర్షానికి భారీ ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో ప్రజలకు రైతులకు నష్టమే తప్ప ఈ వర్షం ద్వారా పలు కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఫ్లెక్సీ బోర్డు నేల ఒరిగిన సంఘటన చోటుచేసుకుంది ఇలా చెప్పుకుంటూ పోతే ఆత్మకూరు ప్రాంతంలో ఈ అకాల వర్షానికి ఎంత నష్టం వాటిల్లింది అనే విషయాన్ని పూర్తి వివరాలతో మళ్లీ తెలుసుకుందాం

ఫ్రీ అయ్యేది.. ఎప్పుడో..!?

- పాడిగింపులోనే భూముల ఫ్రీహోల్డ్
- రెండేళ్లు అవుతున్నా కొనసాగుతున్న నిషేధం
- క్రయవిక్రయాలు జరగక ఇబ్బంది పడుతున్న రైతులు
- ప్రభుత్వ భూముల ఆన్లైన్లోనూ ఇదే పరిస్థితి
- ఎన్ని రోజులని ఎదురుచూపులంటూ భూహక్కుదారుల పెదవి విరుపు

• వివరాలు 2లో

కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. భూముల ఫ్రీ హోల్డ్, ప్రభుత్వ భూముల మ్యుటేషన్ నిలుపుదల భూ హక్కుదారులకు శాపంగా మారాయి. గతేడాది ఆగస్టులో మొదలైన ఈ నిషేధాన్ని కొనసాగిస్తూనే ఉండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఫ్రీహోల్డ్ భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగాయంటూ కూటమి సర్కారు నిషేధం విధించింది. ఈ ఫ్రీ హోల్డ్ భూములపై విచారణ జరుపుతున్నామంటూ నిషేధాన్ని కొనసాగిస్తూ వస్తోంది. ఈ నిర్ణయంతో అసలైన హక్కుదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

కర్నూలు మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి :
ఎన్నాళ్ళని ఎదురుచూపు :
గత ఏడాది ఆగస్టులో ఫ్రీహోల్డ్ భూములపై నిషేధం విధించారు. అప్పటి నుంచి ఏడు సార్లు ఈ ఆదేశాలను పొడిగిస్తూ వచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఫ్రీహోల్డ్ భూముల విషయంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ అక్రమాల వాస్తవాలను, చట్టబద్ధతను పరిశీలించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు. అయితే ఈ విచారణ ఇంకా కొలిక్కి రాకపోవడంతో, నిషేధాన్ని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పొడిగింపు వల్ల తమ పట్ట అన్ని పత్రాలు సరిగ్గా ఉన్నప్పటికీ, భూముల క్రయవిక్రయాలు జరుపుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.
జీవో నెంబర్ 596 ఏం చెబుతోన్నదటే..
2023 లో అప్పటి ప్రభుత్వం భూముల ఫ్రీ హోల్డ్ కు సంబంధించి జీవో నెంబర్ 596 ను విడుదల చేసింది. వివిధ వర్గాలకు భూమి అసైన్ చేసి 20 సంవత్సరాలు పూర్తి అయితే వాటిని ఫ్రీ హోల్డ్ చేయాలన్నది ఈ జీవో ఉద్దేశం. ఈ క్రమంలోనే గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల ఎకరాల భూములను ఫ్రీ హోల్డ్ చేసింది. కర్నూలు ఉమ్మడి జిల్లా విషయానికొస్తే దాదాపుగా లక్ష ఎకరాల భూములను ఫ్రీ హోల్డ్ చేసింది. అయితే ఈ ఫ్రీ ఫోల్డ్ అయిన భూముల విషయంలో అనేక అవకతవకలు జరిగాయి అంటూ కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా ఈ హోల్డ్ అంశాన్ని పక్కనపెట్టి విచారణ జరుగుతుందంటూ కాల యాపన చేస్తోంది. దీంతో అసలైన హక్కుదారులు భూముల క్రయ విక్రయాలు జరుపుకోలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.
సమస్యలను పరిష్కరించని రీ సర్వే..
రైతులు, భూ యజమానులకు వరంగా మారుతుందనుకున్న రీ సర్వే శాపంగా మారింది. ఇప్పటివరకు ఉన్న సమస్యలు తొలగిపోతాయనుకున్న రైతులకు కొత్తతలనొప్పి వచ్చి పడింది. రీసర్వే సక్రమంగా...

బుడగజంగాల కాలనీ బాధితులకు మెరుగైన వైద్యం అందించండి

- మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధిః

నంద్యాల పట్టణంలోని వైఎసా ్ఆర్నగర బుడగజంగాల కాలనీలో నిన్నరాత్రి చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన చాల బాధకరమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నెల్లూరు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఫరూక్ ఘటన గురించి తెలిసిన వెంటనే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తక్షణమే మెరుగైన సేవలు అందించాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారితో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి ఘటన తీవ్రతను తెలుసుకొని బాధితులకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. నంద్యాల ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ బాధితులు ఏవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుంది ఏవరికి ఎటువంటి ప్రాణపాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం అదేశాలు ఇచ్చామని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు వెంటనే స్పందించి బాధితులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని వారికి ధైర్యం చెప్పాలని మంత్రి ఫరూక్ సూచించారు. ప్రజారోగ్యవిషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రమాదకరమైన కలర్ షుగర్ క్యాండీ స్వాధీనం

కర్నూలు అర్బన్ మార్చి 24 ప్రభాతవార్త :
నగరంలోని బళ్లారి చౌరస్తాలో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే, నిషేధిత రంగులు కలిపిన షుగర్ క్యాండీ (పీచు మిఠాయి) విక్రయాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు.ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఈ రంగుల క్యాండీలను విక్రయిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. సుమారు రూ. 2,000 విలువైన నిషేధిత పీచు మిఠాయిలను స్వాధీనం చేసుకుని, అక్కడికక్కడే వాటిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార భద్రతా నియమాలను అతిక్రమిస్తే మరియు అనుమతి లేని రంగులను ఆహార పదార్థాల్లో కలిపితే కఠిన చర్యలు తప్పవని అధికారి రాజగోపాల్ హెచ్చరించారు. ఇటువంటి ప్రకాశవంతమైన రంగులు కలిపిన మిఠాయిలు ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి ప్రమాదకరం. వీటిని కొనేముందు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

విధుల్లో ఎందుకంత నిర్లక్ష్యం : కమిషనర్

కర్నూలు మున్సిపల్, మార్చి 24, ప్రభాతవార్తః

విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం సహించబోమని రహదారుల విస్తరణ పనుల్లో అశించిన పురోగతి కనబడడం లేదని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలో నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారుల విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నప్పటికి ఆ పనుల్లో నిర్లక్ష్యం కనిపించడం అందోళనకరమన్నారు. నదరు విధుల్లో నిమగ్నమైన సిబ్బందికి ఇతర పనుల నుంచి మినహాయింపు ఇచ్చినా పురోగతి అశించిన స్థాయిలో లేకపోవడం సరికాదన్నారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో కౌంటర్‌లు దాఖలు చేయడం రిట్ పిటిషన్‌పై చర్యలు తీసుకోవడం, కోర్టు తీర్పులు అమలు చేయడం వంటి అంశాల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సీ అండ్ డి వేస్ట్ మేనేజ్మెంట్ విధానాన్ని క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని భవనం కూల్చివేత దారులకు ముందస్తు అవగాహన కల్పించాలని అదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జీ సిటి ప్లానర్ వై వెంకటరమణ, పట్ట ణ ప్రణాళికా అధికారి అంజద్‌బాష, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆదోని నియోజకవర్గంలో ఓటర్ మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష

90 లక్ష్య సాధనకు బిఎల్ఓలు కృషి చేయాలి - జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్.

ఆదోని మార్చి 24 ప్రభాతవార్త :

జిల్లాలో జరుగుతున్న ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమం పురోగతిపై జాయింట్ కలెక్టర్ నూరుర్ ఖమల్ సోమవారం ఆదోని నియోజకవర్గంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ కనీసం 90 శాతం మ్యాపింగ్ లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఆదోని నియోజకవర్గంలో ప్రస్తుతం ఓటర్ మ్యాపింగ్ పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప పురోగతి నమోదవుతున్నదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ తహశీల్దార్ శేషఫణి, డిప్యూటీ తహశీల్దార్ బాబు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేర నివారణే.. ప్రథమ లక్ష్యం..!

: డ్రోన్ కెమెరాలతో పెట్రోలింగ్ ముమ్మరం
: నెలవారీ నేర సమీక్షా సమావేశం

కర్నూలు, మార్చి 24, ప్రభాతవార్త :

జిల్లాలో నేర నియంత్రణలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్న నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నేర నియంత్రణను కట్టుదిట్టం చేయాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి ప్రాధాన్యత కేసులను 7 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. రాత్రి గస్తీలు, విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని, రౌడీ షీటర్లపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని తెలిపారు. మొబైల్ రికవరీ, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మార్చి 28 నుంచి క్రికెట్ బెట్టింగ్‌పై నిఘా పెంచాలని, డ్రోన్ కెమెరాలతో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, భార్గవి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మార్చి 31 నాటికి విద్యుత్ స్థంభాల ఏర్పాటు పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్

నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధిః

ఆర్డీఎస్ఎస్ పథకం కింద వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ స్థంభాల పనులను సంబంధిత శాఖలు సమన్వయంతో వేగవంతంగా పూర్తిచేసి మార్చి 31 నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాలులో ఆర్డీఎస్ఎస్ పథకం అమలు, విద్యుత్ స్థంభాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జేసీ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైలం సబ్ డిఎఫ్ఓ బబితా కుమారి , ట్రైనీ డిప్యూటి కలెక్టర్ తోగట ప్రియాంక, విద్యుత్‌శాఖ ఎస్ఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందిస్తు నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా విద్యుత్ ట్రిప్పులు తగ్గించి లో ఓల్టేజ్ సమస్యలను నివారిస్తు స్థిరమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులకు సంబంధించిన ఏడు ప్రదేశాల్లో ఇరువైపుల విద్యుత్ స్థంభాలు ఏర్పాటు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పూర్తిచేయాలని అదేశించారు. అటవీశాఖలోని నాలుగు ప్రదేశాల్లో పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో చర్చించి వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గాలేరు నగరి, సుజల స్రవంతి ప్రాజెక్టు పరిసరాల్లో ఏర్పాటు చేసిన 15 విద్యుత్ స్థంభాల పనులను కూడ సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించి పూర్తిచేయాలని కలెక్టర్ అదేశించారు.

విద్యుత్‌ఘాతంతో లైన్‌మెన్‌కు తీవ్రగాయాలు

కొత్తపల్లి, మార్చి 24, ప్రభాతవార్తః

విద్యుత్ ఘాతంతో జూనియర్ లైన్‌మెన్‌కు తీవ్ర గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని శివపురం చెంచుగూడెంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జూనియర్ లైన్‌మెన్ ఇబ్రహిం శివపురం చెంచుగూడెం వద్ద విద్యుత్ స్థంభం ఎక్కి తీగలను బిగిస్తుండగా షాట్‌సరూ ్యట్‌తో విద్యుత్‌ఘాతానికి గురయ్యారు. దాంతో ఛాతి, కడుపు భాగంలో తీవ్రగాయాలు అయ్యాయి, వెంటనే స్థానికులు 108లో ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రాధమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అగ్నికి గుడిసె.. దగ్ధం..!

- రూ.2 లక్షల ఆస్తి నష్టం

రుద్రవరం, మార్చి 24, ప్రభాతవార్తః

మండలంలోని హరినగరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున సంభవించిన అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం అయింది. గ్రామసు ్థల వివరాల మేరకు గ్రామానికి చెందిన బేటి కనకమ్మ ఇంటిలో తెల్లవారుజామున హఠాత్తుగా మంటలు చేలరేగి పూర్తిగా గుడిసె దగ్ధం అయిందన్నారు. ఈప్రమాదంలో వంట సామాగ్రి, దస్తులు, ధాన్యం, టీవీ తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయన్నారు. ఈఅగ్ని ప్రమాదంలో దాదాపు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. ఇంటిలో మంటలు వ్యాపి ంచడంతో గ్రామసు ్థలు సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేశారు. కాలిన గుడిసెను విఆర్వో పుల్లయ్య పరిశీలించారు. నష్టం వివరాలను నివేదికగా తయారుచేసి పై అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

ఫ్రీ అయ్యేది..ఎప్పుడో..!?

(మొదటి పేజీ తరువాయి) : చేయకపోవడం, భూముల వివరాలు తప్పుగా నమోదు చేయడం వంటి కారణాలతో రైతులు, భూ యజమానులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత ప్రభుత్వంలో రీ సర్వేలో చోటుచేసుకున్న భారీ తప్పిదాలను సాకుగా చూపిస్తూ కూటమి సర్కారు ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వ భూముల మ్యుటేషన్ సేవలను పూర్తిగా నిలిపివేసింది దీంతో రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడింది. రైతులు తమ భూమిని అమ్ముకోవాలన్నా, అభివృద్ధి చేయాలన్నా, రుణాలు తీసుకోవాలన్నా ప్రభుత్వ విధానాలు అడ్డంకిగా మారాయి. **తహసిల్దార్లను కాదని..** రీసర్వేలో వచ్చిన తప్పులను సరిచేసే అధికారాలు తహసిల్దార్లు, మండల స్థాయిలోనే ఉండాలి. అయితే ప్రతి చిన్న సమస్యను కలెక్టర్, సిసిఎల్ ఏ స్థాయిలో ముడి పెట్టేయడంతో సామాన్యులు అంతవరకు వెళ్లి పనులు చేయించుకోలేని పరిస్థితి ఏర్పడింది. కొంతమంది నెలలు, సంవత్సరాలు తిరిగి కూడా పరిష్కారం లేక ఇబ్బందులు పడుతున్నారు. **జాయింట్ ఎల్పిఎం నెంబర్లతో ఇక్కట్లు..** గత ప్రభుత్వంలో తప్పులు జరిగాయని చెబుతూ రైతులకు, భూ యజమానులకు, వ్యాపారులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్న విమర్శలు ఉన్నాయి. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలే గాని కొత్త ఇబ్బందులను సృష్టించడం ఎంతవరకు సమంజసమనే వాదన వినిపిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న రిసర్వే లో కొన్నిచోట్ల భూములకు జాయింట్ ఎల్పీఎం నెంబర్లు ఇస్తున్నారు. దీనివల్ల రైతులు ఆ భూములను క్రయవిక్రయాలు జరుపుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. రైతు తన భూమి విక్రయించుకోవాలంటే తిరిగి జాయింట్ ఎల్పిఎం నెంబర్ నుంచి వేరు చేయించుకోవలసి వస్తోంది. ఇందుకోసం మళ్లీ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మండలంలోనే భూ సమస్యల పరిష్కారం ఉండాలి.. చిన్న సమస్యలకే తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్, సిసిఎల్ ఏ వరకు ఫైళ్లను తిప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలన్నీ మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. **ప్రత్యక్షంగా పరోక్షంగా నష్టం..** రీ సర్వే తప్పిదాలు, మరియు మ్యుటేషన్ సేవలు ఆగిపోవడం వలన దాదాపు ఏడాదిన్నరలో 30 నుండి 40 వేల కోట్లు నష్టం జరిగింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఒక్క రిజిస్ట్రేషన్ల శాఖ నుంచచే రిజిస్ట్రేషన్ ల వలన ఏడాదికి 10 వేల నుండి 12 వేల కోట్ల ఆదాయం సమకూరుతోంది. అది ప్రస్తుతం 30 నుండి 40 శాతానికి పడిపోయింది. ఇక రైతులకు నష్టం 5 వేల నుండి 7 వేల కోట్లు జరిగి ఉండవచ్చని అంచనా. భూమి అమ్ములేక, కొనలేక, రుణాలు పొందలేక ఇలా అనేక రకాలుగా రైతులు నష్టపోయారు. ప్రభుత్వం తక్షణమే మ్యూటేషన్ సేవలను తిరిగి ప్రారంభించకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, భూ యజమానులు తీవ్రమైన ఆందోళనలు చేపట్టాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. **రియల్ ఎస్టేట్ రంగం పై తీవ్ర ప్రభావం..** రియల్ ఎస్టేట్ రంగం రాష్ట్ర ఆదాయానికి ప్రధాన ఆధారం. కానీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల మూలంగా రియల్ ఎస్టేట్ రంగం స్తబ్దుగా మారింది. పొలాలు స్థలాలు కొనే నాథుడే కరువయ్యాడు. దీంతో రిజిస్ట్రేషన్లు భారీగా పడిపోయాయి.. పెట్టుబడులు తెస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం ఇప్పటికే ఉన్న ఆదాయాన్ని ఏడాదిన్నరగా దెబ్బ తీసుకున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఇవే..

ముటేషన్ సేవలు నిలిచి పోవడం. .. పట్టా భూములు ప్రభుత్వ భూములుగా నమోదు కావడం, .. సర్వీసు ఇనాం భూములు భూములు ఉండటం, .. ఫ్రీ హోల్డ్ ను ఆపేయడం, .. అసలు యజమానుల పేర్లు నమోదు కాకపోవడం, .. కొన్ని భూములను మిగులు భూములుగా చూపడం . రిసర్వే లో జాయింట్ ఎల్పీలు పెట్టడం . మరికొన్ని రెండు కోట్ల ఖాతాలో చేర్చడం వంటి లోపాలతో వేలాది కుటుంబాలు నిస్సహాయ స్థితిలోకి వెళ్లిపోయాయి.

ఇళ్ల స్థలాలు, గృహనిర్మాణ సహాయం కోసం..

బనగానపల్లె, మార్చి 24 ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం బనగానపల్లె పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత పెట్రోల్ బంక్ సర్కిల్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు వందలాది మంది బాధితులతో ర్యాలీ చేపట్టి, అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, బనగానపల్లె పట్టణంలో నివసిస్తున్న నిరుపేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రస్తుతం సిమెంట్, ఇటుకలు, ఇసుక, కంకర ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో గృహనిర్మాణం సాధ్యం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రాయల్టీ విధానం పేదలపై మరింత భారం మోపుతోందని విమర్శించారు. నిరుపేదలు తమ సమస్యలను వెల్లడిస్తూ, ఇళ్ల అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని, నిత్యావసర వస్తువుల ధరలు, విద్యా ఖర్చులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరోజు అద్దె ఆలస్యమైనా ఇల్లు యజమానులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఉద్దేశించి, పేదల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక పట్టణాలకు వచ్చి చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహనిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి, ఏపీ మహిళా సమాఖ్య మండల కార్యదర్శి స్వరూప, మండల సమితి సభ్యులు శివనాగయ్య, సీపీఐ మాల మహానాడు నాయకుడు నాగరాజు, సీపీఐ నాయకులు సుబ్బయ్య, నారాయణ, గంగన్న, తెలుగు రాముడు, రాళ్లకొత్తూరు రాధాకృష్ణ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో బాధిత మహిళలు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు.

ఖోఖో సౌత్ జోన్ జట్టుకు రావుస్ విద్యార్థిని ఎంపిక

ఎమ్మిగనూరు, మార్చి 24, ప్రభాతవార్త : ఎమ్మిగనూరు పట్టణంలోని రావుస్ డిగ్రీ కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం బీసీఏ విద్యార్థిని కే. అశ్విని ఖోఖో సౌత్ జోన్ జట్టుకు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి ఖోఖో పోటీలలో అశ్విని అద్భుత ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ జట్టులో స్థానం సంపాదించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరిలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు ధనుంజయ, గోవిందులు తెలిపారు. అశ్విని సాధించిన ఈ విజయంతో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమైంది. రావుస్ డిగ్రీ కళాశాల సీఈవో తిరుమల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఇర్ఫాన్, సీనియర్ అధ్యాపకులు వెంకటేశులు, గోరంట్ల, వీరేష్, నరసింహులు, రాఘవేంద్ర, విజయ్ కుమార్, విజయరాజు అశ్వినిని అభినందించారు. సౌత్ జోన్ పోటీలలో కూడా అశ్విని ప్రతిభ కనబరిచి కళాశాలకు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

దేవనకొండ, మార్చి 24, ప్రభాతవార్త; అర్హులైన పేదలకు ఇల్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ఇంట న ఇర్మాణ వ్యయాన్ని రూ.5 లక్షలకు పెంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం దేవనకొండలో సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఇంటి స్థలాల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇస్తానని ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తున్నా నేటికీ ఆ ఊసే లేదన్నారు. పేదల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం మరిచిందన్నారు. ఇప్పటికైనా పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా నిధులు మంజూరు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ సుదర్శన్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిమ్మప్ప, కొండప్ప, సీపీఐ మండల నాయకులు శేఖర్, కృష్ణ, మధు, రవి, మద్దిలేటి, హరిచంద్ర, జహంగీర్, వీరస్వామి, నరేష్, రఫీ, రాము, మిన్నయ్య ఆచారి, వీరన్న పాల్గొన్నారు.

ఘనంగా వెల్దుర్తి వెంకటనరసునాయుడు వర్ధంతి

వెల్దుర్తి, మార్చి 24, ప్రభాతవార్త : రాయలసీమ రత్నం బిరుదాంకితుడు, రంగస్థల నటుడు, పౌరాణిక నాటక చక్రవర్తి కీర్తిశేషులు వెల్దుర్తి వెంకటనరసునాయుడు వర్ధంతి వేడుకలను మండల కేంద్రమైన వెల్దుర్తి లో ఆయన మనవడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి జడ్పిటిసి దాది పోగు సుంకన్న సర్పంచ్ ముత్యాల శైలజ, పారిశ్రామికవేత్త తిరువీధి సాయిప్రసాద్, హెల్పింగ్ హాండ్ సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడు, రంగస్థలం నాటక కళాకారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంకటనరసునాయుడు ఆంధ్రప్రదేశ్ లోనే కాక ఇతర రాష్ట్రాలలో పౌరాణిక నాటక ప్రదర్శనలతో ఎన్నో అవార్డులు సాధించి రాయలసీమకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాడని గుర్తు చేసుకున్నారు. మండలంలోని కళాకారుల కళాకారులందరూ కలిసి వెంకటనాయుడు ఇంటి వద్ద ఉచిత నాటకాన్ని ప్రదర్శించారు. కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఎస్టీ పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు వెంకట నాయుడు, రంగస్థల నాటక రంగం కళాకారులు వియం. గోపీనాథ్ నాయుడు, కృష్ణ, రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం

వెల్దుర్తి, మార్చి 24, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ బాలచంద్ర రెడ్డి, డాక్టర్.శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రాబర్ట్ కాక్ ను పూలమాలతో సత్కరించడం జరిగింది. డాక్టర్ బాలచంద్ర రెడ్డి మాట్లాడుతూ టీబీ అనేది ఒక అంటువ్యాధి క్రమం తప్పకుండా మందులు వాడితే తగ్గుతుందన్నారు.ప్రాథమిక దశలోనే టీబి ని గుర్తించి మందులు కరెక్ట్ వాడి బాగా తిని ఎలాంటి దిగులు లేకుండా ఉంటే పూర్తిగా నయం చేయవచ్చు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎర్లీ డయాగ్నస్ అనేది చాలా ముఖ్యము ట్రూనాట్ మిషన్, ఎక్రే మిషన్స్ మన హాస్పిటల్ లో ఉన్నాయి కాబట్టి ఎవరికైనా ఈ లక్షణాలున్నచో స్ఫూటుం టెస్టులు, ఎక్రే మిషన్స్ ఉన్నాయని అందరికి చేయించండి అన్నారు. టీబి పై అవగాహన సదస్సు,పోస్టర్స్ ఆవిష్కరణ,ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ బాను మంజీరా గారు, డాక్టర్ రాజశేఖర్ గారు, హోమియోపతి డాక్టర్ భారతీ దేవి , డాక్టర్ శ్రీవాణి , ఎఎన్ఎంలు , అశాలు సెక్యూరిటి తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 24, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తహసీల్దార్ కార్యాలయం నందు సి పి ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు.మంగళవారం ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేదలకు పట్టణాల్లో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలాలను ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కూటమి ప్రభుత్వమే మంజూరు చేయాలని అలాగే టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పజెప్పాలని కోరారు.లేని పక్షం లో ధర్నా కార్యక్రమం ఉధృతము చేస్తామని హెచ్చరించారు.

బ్రహ్మణ సమ్మేళనం విజయవంతం చేయాలి

ఆళ్లగడ్డ, మార్చి 24, ప్రభాతవార్త: ఏప్రిల్ 26న కడపలో బ్రహ్మణ సమ్మేళనం, వివాహ పరిచయ వేదిక రాష్ట్ర బ్రహ్మణ చైతన్య వేదిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బ్రహ్మణ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా అధ్యక్షులు కెవిపి సుబ్బారావు తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో తమ నివాస కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా బ్రహ్మణ బంధువులు, బ్రహ్మణ వధువరులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కడపలో నిర్వహిస్తున్న బ్రహ్మణ సమ్మేళన వివాహ పరిచయ వేదికను విజయవంతం చేయాలన్నారు. వధువరుల వివారాలను ఏప్రిల్ 20 తేదిలోపు కెపివి సుబ్బారావు బ్రహ్మణ చైతన్యవేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు ఫోన్ 9440351012కు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. పూర్తి వివరాలను ఫోన్‌చేసి తెలుసుకోవాలన్నారు.

నందవరంలో నాబార్డు మార్కెట్ నిర్మాణానికి ముందడుగు

నందవరం, మార్చి 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నందవరంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ఆహ్వానం మేరకు నాబార్డు అధికారులు జిల్లా ప్రతినిధి దామోదరరెడ్డి మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నాబార్డు మార్కెట్ నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు కేటాయిస్తామని గ్రామ పంచాయితీ రూ.1.70 లక్షలు భరించాలని, 20 సెంట్ల స్థలం గ్రామపంచాయితీ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ కేవలం నందవరంలోనే కాకుండా నాగులదిన్నె, హాలహర్వి మిగతా మేజర్ గ్రామ పంచాయితీల్లో ఊడ నాబార్డు సహాయంతో గ్రామ అభివృద్ధి పనులు చేయడానికి కృషిచేస్తానని తెలిపారు. దేశంలో భారతీయ జనతాపార్టీ నాబార్డు సంస్థ గ్రామీణ భారత పునరుద్దరణలో నిశ్శబ్ద శక్తిగా కీలకపాత్ర పోషిసు ్తంది. గ్రామీణ రహదారులు, చెక్‌డ్యాంలు, మార్కెట్‌యార్డులు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, శీతల గిడ్డంగులు వంటి మౌలిక వసతుల నిర్మాణానికి నిధులు అందిసో ్తందన్నారు. బిజెపి మండల నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ వేలం పాటలు

చాగలమర్రి, మార్చి 24, ప్రభాతవార్త: స్థానిక గ్రామపంచాయితీ వేలం పాటలు నిర్వహించినట్లు ఈవో తారకేశ్వరీ తెలిపారు. మండలంలోని స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటల్లో బస్టాండ్, మార్కెట్ రూ.11.60 లక్షలు, వారంతపు సంతమార్కెట్ రూ.1.06 లక్షలు, కబేలా రూ.77 వేలు, బండ్లమెట్ట దిన మార్కెట్ రూ.45 వేలు, 1వ రూం 24 వేలు, రెండవ రూం, మూడవ రూం లక్షా ఏనిమిది వేలు, నాల్గ వ రూం రూ. 1,45,200లు ఐదవ రూం రూ.40,800లు, 6వ రూం.60 వేలు, 7వ రూం రూ.30 వేలు, ఏనిమిదోవ రూం.18 వేలు, తొమ్మిదోవ ప్లాట్‌ఫారం రూ.13,200లు, పదవ ప్లాట్‌ఫారం రూ.13,200. 11వ రూం రూ.18 వేలు, 12వ రూం రూ.25,800లు 13వ రూం రూ.24,600, 14వ రూం రూ.12 వేలు, గత సంవత ్సరం రూ.22,75,400లు రాగ ఈఏడాది రూ.24,62,000లు మొత్తం రూ.1,86,600లు గత సంవత ్సరం కంటే ఎక్కువ ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

తాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలి

సంజామల, మార్చి 24, ప్రభాతవార్త: తాగునీటి నాణ్యత పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఎంపీడివో సాల్మన్ సూచించారు. మంగళవారం ఎంపీడివో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు, విలేజ్ అసిస్ట ెంట్‌లకు ఎంపీడివో సాల్మన్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 15 రోజులకొక సారి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని హెచ్చరించారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్ లీకేజి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మరమ్మత్తులు చేయాలన్నారు. డిప్యూటి ఎంపీడివో సురేష్ బాబు, ఆర్‌డబ్ల్యుసి హరిష్ బాబు పాల్గొన్నారు.

నల్లమలలో లారీ బోల్తా

మహానంది, మార్చి 24, ప్రభాతవార్త: నల్లమల అటవీ ప్రాంతంలోని సర్వ నరసింహస్వామి ఆలయ సమీపంలో లారీబోల్తాపడినట్లు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు.మంగళవారం తెల్లవారుజామున నంద్యాల వైపునుండి గిద్దలూరువైపు వెళ్తుండగా అదుపుతప్పి బోల్తాపడింది. రోడ్డుకు అడ్డుగా ఉండడంతో ఇరువైపుల నుండి రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి శిరివెళ్ల ఎస్ఐలు సిబ్బందితో కలిసి సంఘటన స్థలం చేరుకొని క్రేన్ సహాయంతో బోల్తాపడిన లారీని పక్కకు తొలగించారు. దీంతో నిలిచపోయిన వాహనాలు వారి వారి గమ్యస్థానాలకు వెళ్లిపోయాయి.

క్షయవ్యాధి నిర్వహణకు ప్రతిఒక్కరు సహకరించాలి

చాగలమర్రి, మార్చి 24, ప్రభాతవార్త: క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు సహకరించాలని వైద్యులు ఇమ్రాన్ పేర్కొన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత ్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల నుండి విద్యార్థులు వైద్యసిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలించేందుకు సర్వేనిర్వహిస్తున్నామన్నారు. ఈసర్వేలో గుర్తించిన క్షయవ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం ఉచితంగా మందులను అందజేస్తుందన్నారు. దీనిపై దృష్టిపెట్టి వైద్యసిబ్బంది ప్రతిఒక్కరు పనిచేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాల నుండి స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరు సహకరించాని ప్రతిజ్ఞ చేశారు. వైద్యసిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆవోపా ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణి

ఆళ్లగడ్డ, మార్చి 24, ప్రభాతవార్త: ఆవోపా మహిళా విభాగ్ సేవానిధి ఆధ్వర్యంలో దివంగత కొప్పరపు పద్మనాభయ్య జ్ఞాపకార్థం ఆయన సతీమణి శ్రీదేవి కుటుంబ సభ్యులు మంగళవారం ఆళ్లగడ్డలోని ఆవోపా కార్యాలయంలో పేద మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఆవోపా మహిళా అధ్యక్షురాలు కొశెట్టి సుజాత మాట్లాడుతూ దివంగత పద్మనాభయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు పేదలకు చీరలు పంపిణి చేయడం ఆదర్శనీయమని తెలిపారు. కృష్ణమూర్తి, నాగమణి, ఆవోపా మహిళా సభ్యులు కాత్యాయిని సునంద, నాగలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలి



కొత్తపల్లి, మార్చి 24, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేనివారికి 3 సెంట్ల ఇళ్ళస్థలం ఇవ్వాలని లేనిపక్షంలో ప్రభుత్వ స ్థలాల్లో ఎర్రజెండాలతో గుడిసెలు నిర్మించుకుంటామని సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు యాదవ్ అన్నారు. ఆయన మంగళవారం ఇళ్ళస్థలాల సాధనకై రాష్ట్రవ్యాప్త పిలుపులో సీపీఐ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ ఆరుణకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థికసాయం అందించాలని భూమి లేని నిరుపేదలకు సాగుభూమి పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండలం ప్రతి గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాలెం నాగిరెడ్డి, భీమలింగం, ఓబులేసు, లింగస్వామి నాయక్ పాల్గొన్నారు.

నీటి నాణ్యత ప్రమాణికంపై శిక్షణ

రుద్రవరం, మార్చి 24, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం వారి ఆధ్వర్యంలో నీటి నాణ్యత ప్రమాణికంపై మరియు ఎఫ్‌టికే (ఫీల్డ్ టెస్ట్ కిట్) పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డివిజనల్ ఇంజనీర్ వినోద్‌కుమార్, ఎంపీడివో భాగ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్ట ెంట్ ఇంజనీర్ సుబ్రమణ్యంలు పాల్గొన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో మంగళవారం వారు మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంలో క్షేత్రస్థాయి సిబ్బంది పాత్రను వారు వివరించారు. కలుషిత నీరు తాగడం వల్ల మానవుల ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలు వివరించి ఫీల్డ్ టెస్టు కిట్ ద్వారా పిహెచ్‌పో ్లరైడ్ క్లోరైట్, నైట్రేట్, ఐరన్ వంటి ఏనిమిది రకాల పరీక్షలు ఏలా నిర్వహించాలో ప్రత్యక్షంగా చూపించారు. పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తమ పరిధిలోని గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా క్లోరిన్ శాతం 0.2 పీపీఎం కంటే తక్కువగా ఉంటే వెంటనే ఉన్నతస్థాయి ల్యాబ్‌లకు నీటి నమూనాలను పంపాలని వారికి అదేశించారు. ఈపరీక్షల ఫలితాలను తప్పనిసరిగా డబ్ల్యుక్యూఎంఐఎస్ లేదా ఆర్‌డబ్ల్యుఎస్ వన్‌యాప్‌లో నమోదుచేయాలని గ్రామస్థాయిలో శిక్షణ పొందిన మహిళల సహకారంతో ఈప్రక్రియ నిరంతరం పర్యవేక్షించాలని వారు సూచించారు.

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

మద్దికెర, మార్చి 24, ప్రభాతవార్త; గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ యొక్క కిఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కోసం కృషి చేసిన ఏ యొక్క గ్రామీణప్రాంత ప్రజలు మరిచిపోరని అగ్రహారం గ్రామానికి చెందిన ఆనంద్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆదితి సేవలు గ్రామీణ ప్రాంతాల్లో పునర్వితం కావడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి, సీఎం చంద్రబాబు, నారా లోకేష్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పేదల పక్షాన నిలబడే ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రాము, ఈశ్వరయ్య, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

అప్‌సెట్ ధర పెంపు- వేలంలో పాల్గొనకుండా వెళ్లిన బిడ్డర్లు

జూపాడుబంగ్లా, మార్చి 24, ప్రభాతవార్త : తర్తూరు శ్రీరంగనాద స్వామి తిరుణాల సందర్భంగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించాల్సిన టోల్ గేట్ వేలం పాటలు అధికారులు మరోసారి వాయిదా వేశారు. టోల్‌గేట్ వేలం పాటల నిర్వాహణకు కార్యదర్శి రాము సర్పంచ్ నాగిరెడ్డిని పిలువకపోవడంతో వేలం పాటలకు ఆయన గైర్హాజరు కావడంతో వేలంపాటలు వాయిదాపడిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం ఉదయం ఈఓఆర్డి పద్మావతి, సర్పంచ్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శి రాము టోల్‌గేటు వేలం పాటల్లో పాల్గొనే వారు రూ.20 వేలు డిపాజిట్ చెల్లించాలని కోరారు. దీంతో నలుగురు బిడ్డర్లు డిపాజిట్ చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. డిడిఓ అన్వారాబేగమ్ టోల్‌గేట్ పాట అప్‌సెట్ ధర రూ 2,90,000 లుగా నిర్ణయించి ఉత్తర్వుర్లు జారీ చేశారు. ఈ మేరకు అధికారులు టోల్‌గేట్ ప్రారంభ ధర రూ 2.90 లక్షలు అనడంతో బిడ్డర్లు షాక్‌కు గురైయ్యారు. మాకు ఈ వేలం పాటలు వద్దని తమ డిపాజిట్లు వెనుకకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో అధికారులు చేసేది ఏమిలేక డిపాజిట్లు బిడ్డర్లకు ఇవ్వడంతో వేలం పాటలు రెండవసారి వాయిదా పడ్డాయి. అప్‌సెట్ ధర తగ్గిస్తేనే టోల్‌గేట్ వేలం పాటల్లో పాల్గొంటామని బిడ్డర్లు అధికారులకు తేల్చిచేపారు.¬ ఈఓఆర్డి మాట్లాడుతూ వేలం పాటదారుల విజ్ఞప్తి మేరకు అప్‌సెట్ ధర తగ్గించే విషయం డిడిఓ ద ృష్టికి తీసుకెళ్లతామన్నారు. డిడిఓ అప్‌సెట్ ధర తగ్గిస్తే వేలం పాటలు బుధవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ టిడిపి నాయకులు రమణారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలి

ఎమ్మిగనూరు టౌన్, మార్చి 24,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మిగనూరు తాలూకా కేంద్రంలోని సోమప్ప సర్కిల్ వద్ద మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 12వ పిఆర్సి కమిషన్ ఛైర్మన్‌ను వెంటనే నియమించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు.ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.దావీద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర సహాధ్యక్షులు నాగమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు, జిల్లా కార్యదర్శి గుమ్మల బాబు, పూర్వ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల ఆర్థిక హక్కులను పరిరక్షించాలంటే వెంటనే 12వ పిఆర్సి కమిషన్‌ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బకాయి పడ్డ నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన అన్ని ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.ఇంకా, మెమో నెంబర్ 57 ప్రకారం 2003కి ముందు సేవలో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, హెల్త్ స్కీంలో ఉన్న లోపాలను సవరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ దీక్షకు మద్దతుగా సిఐటియు మండల అధ్యక్షులు గోవిందు హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లకు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అలాగే కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ దీక్ష శిబిరంలో ప్రసాద్, సుధాకర్, రాజు, నరసింహ, భాస్కర్, కేశన్న, రాజన్న, వెంకటరాముడు, గురుస్వామి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యుటిఎఫ్ నాయకులు విజయలక్ష్మి, ఇందిరా, విజయ్ కుమార్, అల్లా ప్రకాష్, రామాంజనేయులు, సుధాకర్, మల్లికార్జున, రామ్మోహన్ రావు, నారాయణ, కె. నాగరాజు, మాదన్న, శాంతిరాజు, సుజాత, నాగ స్వర్ణలత పాల్గొన్నారు.

పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

మంత్రాలయం, మార్చి 24, ప్రభాతవార్త; ఉద్యోగుల ఆర్థిక సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రాలయం నియోజకవర్గ స్థాయిలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టినట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కౌలన్న, సురేష్‌బాబు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు చంద్రపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 జూలై 2023 నుంచి 12వ పీఆర్‌సీ అమలు చేయాల్సి ఉండగా, 32 నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. అలాగే నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, మెమో నంబర్ 57ను అమలు చేయాలన్నారు. అలాగే పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యూటేషన్, పీఎఫ్ లోన్లు, ఈఎల్స్ వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుత పని చేస్తున్న ఉద్యోగులకు మెడికల్ బిల్స్, ఈఎల్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓంకార్, లింగరాజు, ప్రశాంత్, భూపాల్, జిక్రియ, ఉసేన్, శాంతన్న, అశోక్‌కుమార్, లోకనాథ్, విజయ్, రవి, భాస్కర్, రాజు, రామదాసు, రామకృష్ణ పాల్గొన్నారు.

దేశం గెలుస్తోంది టీబీ ఓడిపోతుంది

ఆత్మకూరు, మార్చి 24, ప్రభాతవార్త : ప్రపంచ టీబీ డే సందర్భంగా మంగళవారం పట్టణంలోని మలేరియా వైద్యశాల ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సూపరెంటెంట్ డాక్టర్ రాయుడు బైర్లుటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి హర్షలు నోబుల్ బహుమతి గ్రహీత,టిబి బ్యాక్టీరియా కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్ కు పూలమాలలు వేసి వైద్యరంగంలో అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధిని తొలి దశలో గుర్తించడానికి ప్రభుత్వం సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం పలుచోట్ల ట్రూ నాట్, సి బి నాట్ పరికరాలను ఏర్పాటు చేసి ఉచితంగా గళ్ళ పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. టీబీ నిర్ధారణ అయిన వెంటనే రోగికి ఉచితంగా మందులు అందిస్తూ, రోగి ఖాతాలో పోషకాహార నిమిత్తం నెలకు వెయ్యి రూపాయల చొప్పున ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కలిసికట్టుగా టీబీ రహిత సమాజం నిర్మిద్దామని పిలుపునిచ్చారు. టిబి సూపర్వైజర్లు చెరుకు రవికుమార్, మస్తానయ్య మాట్లాడుతూ ఈరోజు నుండి మొదలవుతున్న టీబీఎంబీఏ 2.0 కార్యక్రమంలో భాగంగా గుర్తించబడ్డ వల్నబుల్ జనాభాను మరియు హైరిస్కు గ్రామాల నందు ఇంటింటి సర్వే నిర్వహిస్తామని క్షయ వ్యాధి అనుమానితులకు ఉచితంగా ట్రూ నాట్ ద్వారా గళ్ళ పరీక్షలు, హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే ద్వారా ఎక్స్ రే పరీక్ష చేస్తామని తెలిపారు. మనందరి పంతంటీబీ అంతం, క్షయ నివారణ మన అందరి బాధ్యత, దేశం గెలుస్తుందిటిబి ఓడిపోతుంది అంటూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ జబీబుల్లా, ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ శివ, ల్యాబ్ సూపర్వైజర్ సౌజన్య, మేరీబా సంస్థ మేనేజర్ జుల్ఫికర్ అర్బన్ బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు,మేరీబా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

అడవులపై విద్యార్థులకు అవగాహన

మహానంది, మార్చి 24, ప్రభాతవార్త: అడవులు వాటి పరిరక్షణ గురించి విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. తిమ్మాపురం మోడల్ స్కూల్ విద్యార్థులకు పచ్చర్లలోని ఏకో టూరిజం వద్ద ప్రత్యేక వాహనాల్లో అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లి అక్కడి అడవుల వలన మానవాళిక జరిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌వో హైమావతి, ఎఫ్‌బివో శ్రీనివాసులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిరంతర సేవా కార్యక్రమాలు

నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి: దివ్యాంగులకు నెలవారి మందుల పంపిణి, మూడు చక్రాల సైకిళ్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు వంటి ఉపకరణాలు అందజేసే కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు డా.జి రవికృష్ణ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎంపివి రమణయ్య నిర్వహణలో జిపి వెంకటస్వామి పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు గుత్తి శ్రీహరి సౌజన్యంతో బనగానపల్లెకు చెందిన దివ్యాంగురాలు బాల సుబ్బమ్మకు మూడు చక్రాల సైకిల్‌ను అందజేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుష్మ సౌజన్యంతో 20 మంది దివ్యాంగులకు నెలవారి మందులను పంపిణి చేసి, పదిమంది దివ్యాంగులకు ఐఎంఏ నంద్యాల హెల్త్‌కార్డులను ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డా.మహమ్మద్ రఫీ అందజేశారు. ఈకార్డులు ద్వారా నంద్యాల ఐఎంఏ వైద్యుల ఆసుపత్రుల్లో ఉచిత ఓపిడి సేవలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఏటా పబ్బు తులసి కృష్ణ పద్మశాలీయ ట్రస్ట్ తరుపున దివ్యాంగులకు ఒక కుట్టు అందజేసిన పబ్బు తులసి కృష్ణను నెలరోజు ఉచిత ఓపిడి సేవలు అందించి ప్రతిగురువారం ఉచిత ఓపిడి సేవలు అందిస్తానని ప్రకటించిన ప్రముఖ ఎముకల, కీళ్ళ వైద్య నిపుణులు డా.మహమ్మద్ రఫీలను శాలువ జ్ఞాపికలతో సత్కరించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, సభ్యులు రామయ్య, పబ్బు తులసి కృష్ణ, దివ్యాంగులు పాల్గొన్నారు.

ఎమ్మార్వోకు సీపీఐ వినతిపత్రం

కొలిమిగుండ్ల, మార్చి 24, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సీపీఐ కమిటీ సభ్యులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని, గతంలో ఇచ్చిన ఆర్జీలను కూడ చర్యలు తీసుకో వడం లేదని కూటమి ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారన్నారు. ధర్నా తరువాత కూడ సమస్యలు పరిష్కరించకపోతే నిరాహారదీక్షలుచేపడతామని హెచ్చరించారు. సిపిఐ, ఏఐటియుసి, రైతు సంఘం, మహిళా సమాఖ్య సంఘాలు అన్ని కలిసి సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, మండల కార్యదర్శి సూర్యనారాయణ, ఏఐటియుసి మండల అధ్యక్షులు చంటి, మండల కార్యదరి ్శ వద్దే మహేష్, కంబగిరి స్వామి, లక్ష్మీనారాయణ, శ్రీరంగ, సు బ్రమణ్యం, ఎల్ఐసి పుల్లయ్య, వినయ్, పెద్దయ్య, రమణ, రంగనాయకులు, మహిళా మండలి అధ్యక్షురాలు రాధిక, మహిళా మండలి కార్యదర్శి అంజలి దేవి, నాగలక్ష్మీ, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

ఆదోనిలీగల్, మార్చి 24, ప్రభాతవార్త; ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించడం సమంజసం కాదని ఉపాధ్యాయులు రణభేరి మోగించారు. సమస్యల సాధనకై రణభేరిని యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆదోని పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల కావొస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సమరానికి తాము సిద్ధమని తెగేసి చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలను యూటీఎఫ్ సీనియర్ నాయకులు శివమూర్తి, జగదీశ్వరయ్య, కృష్ణమూర్తిగౌడ్, హెచ్ఎం ఫయాజ్, యూటీఎఫ్ పట్టణ గౌరవాధ్యక్షుడు సునీల్ రాజ్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ దీక్షల్లో నాయకులు గాదిలింగప్ప, లింగన్న, సుధాకర్, నారాయణ, మల్లికార్జున, కృష్ణుడు, నాగేష్, మల్లికార్జున, రంగన్న, జగన్మోహన్, సి.బాబు, మహేశ్వరరెడ్డి, జనార్ధన్, సి.రంగన్న, సక్కరి భాస్కర్, లక్ష్మన్న కూర్చొన్నారు. దీక్షా శిబిరానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ దేవిశెట్టి ప్రకాష్, ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, శశిధర్ సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ పీఆర్సీ కమిషన్‌కు చైర్మన్‌ను వెంటనే నియమించాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిలను చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలన్నారు.

అదాయం పెంచడము జిల్లానుముందంజలో ఉంచాలి

నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్తప్రతినిధి : జిల్లాలో ప్రదాన అదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని విభాగాలు సమన్వయముతో పని చేసి నిర్దే:ఇత వార్శిక లక్ష్యాలను అదికమించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. మంగళ వారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లో ఎక్సైజ్ వాణిజ్య పన్నుల మైనింగ్ రిజిస్ట్రేషన్ రవాణా తదితర విభాగాల అదికారులతో కలెక్టరు సమీక్ష నిర్వహించారు. డిఅర్ఓ రామునాయక్ ట్రైని డిప్యూటి కలెక్టరు తోగట ప్రియాంక తో పాటు సంబందిత శాఖల అదికారులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో అదాయ వృద్ధి సాదించేందుకు ప్రతి శాఖ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకుసాగాలని చెప్పారు. ఎక్సైజ్ శాఖకు వార్శికంగా ఇప్పటి వరకు రూ 1159కోట్ల అదాయం సాదించడము జరిగిందని తెలిపారు. గత అర్థిక సంవత్సరములో పోలిస్తే ఈ ఏడాది సుమారు 10శాతము వృద్ధి నమోదైందని వెల్లడించారు. మైనింగ్ శాఖకు రూ 247 కోట్ల లక్షయం నిర్దేశించగా ఇప్పటి వరకు రూ 231 కోట్ల అదాయం సమీకరించారని చెప్పారు. వాణిజ్య పన్నుల శాఖకు రూ 757.89కోట్ల లక్ష్యంఉండగా ఇప్పటి వరకు రూ 584.27 కోట్ల మేర అదాయం వసూలు చేసినట్లు వివరించారు. ఈ నేపద్యములో మిగిలిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో ని ప్రవేటు పాఠశాల్లో రూ 15వేలకుపైగా వేతనం పొందుతున్న ఉద్యోగుల నుండి ప్రొఫెషనల్ టాక్సు వసూలు చేయడానికి వసరమైన వివరాలను సేకరించి సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అదికారి (డిఈఓ) ను కలెక్టరు అదేశించారు. రిజిస్టేషన్ శాఖకు రూ 201కోట్ల లక్షయం నిర్దేశించగా ఇప్పటి వరకు రూచ 183కోట్ల అదాయం నమోదు అయిందన్నారు.రవానా శాఖకు రూ 160.54కోట్ల లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు రూ 117.33 కోట్ల అదాయం సమీకరించినట్లు చెప్పారు.అన్ని శాఖలు సమిష్టిగా కృసి చేసి గత అర్థిక సంవత్సరాన్నిమించి లక్ష్యాలను అదికమించేలా చర్యలు చేపట్టాని కలెక్టరు స్పష్టము చేశారు.

ఆలయ స్థలం దర్గాగా కబ్జా..

మద్దికెర, మార్చి 24, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం వెనకల గతంలో ఆలయం గోశాల నిర్మాణం కోసం ఒక దాత స్థలం కేటాయించడం జరిగింది. ఆ స్థలంపై సర్వహక్కులు గుడిపై ఉన్నప్పటికీ చుట్టూ పక్కల వారు ఆలయం స్థలం దర్గాగా కబ్జా చేస్తున్నారని, కాపాడాలని పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు కరుణించడం లేదని భక్తాదులు వాపోయారు. ఈ స్థలం వివాదంపై త్వరలో జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేయడానికి కూడా వెనుకాడబోమని భక్తులు స్పష్టం చేశారు. అధికారులు స్థలం వివాదాన్ని పరిష్కరించకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్ననయని,అధికారులపై నమ్మకంసన్నగిల్లుతోందని భక్తాదులు వాపోతున్నారు.

80 బన్నూరు చెంచు కాలనీలో ఉచిత వైద్యశిబిరం

జూపాడుబంగ్లా, మార్చి 24, ప్రభాతవార్త : జూపాడుబంగ్లా మండలంలోని 80 బన్నూరు చెంచు కాలనీలో స్థానిక ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సభ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 50 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వీరిలో 40 మందికి బిపి పరీక్షలు, 20 మందికి రక్త శాతం తెలిపే పరీక్షలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ సభ మాట్లాడుతూ క్షయ వ్యాది ఎలా వస్తుంది, వ్యాధి లక్షణాలు, క్షయవ్యాది వల్ల కల్గే నష్టాలు, చికిత్స గురించి వివరించారు. టి.బి హరేగా-దేశ్ జీతేగా అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆరోగ్య పర్యవేక్షకులు రాముడు, విజయలక్ష్మమ్మ, ఆరోగ్య కార్యకర్త రాములమ్మ, చెంచు సంఘం నాయకులు పుల్లయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

26న ఎక్సైజ్‌స్టేషన్ కార్యాలయ ఆవరణలో వేలంపాట

– ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సైదుల్

ఆదోనిటౌన్, మార్చి 24, ప్రభాతవార్త; ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిదిలో వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 26వ తేదీన స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సైదుల్ మంగళవారం తెలిపారు. 26న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ఉంటుందని, ఆసక్తి గల వారు దారావత్తు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

మహానంది, మార్చి 24, ప్రభాతవార్త: క్షయ వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని తిమ్మాపురం వైద్యశాల డాక్టర్ వేణు కార్తీకేయ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపిహెచ్ఓ వుశేన్‌రెడ్డి,అమినాబి, శివ, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26న కోసిగి పంచాయితీ వేలాలు..

కోసిగి, మార్చి 24, ప్రభాతవార్త : మేజరు గ్రామ పంచాయితీకి ఆదాయ వనరులు, ప్రతిఫలమిచ్చు వ్యాపారములకు సంబందించి 2026-27 ఆర్థిక సంవత్సరంనకు గాను వేలాలను ఈ నెల 26వ తేది గురువారం ఉదయం 11 గంటలకు బహిరంగంగా మేజరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మేజరు గ్రామ ఇంచార్జీ కార్యదర్శి రంగస్వామి మంగళవారం విలేకర్లకు తెలిపారు.. గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన ఈ వేలం పాటలు నిర్వహించబడుతాయన్నారు.. ఇక ఈ వేలాలలో పాల్గొను వారు వారపు సంత మార్కెట్‌కు (ఇందులో పశువుల సంత లేదు), బండిమెట్టకు రెండు వేలాలకు సంబందించి ఒక్కొక దానికి డిపాజిట్ కింద రూ.50వేలు ప్రకారం, అలాగే ఆస్థి ధృవీకరణను రూ.2 లక్షలకు పెట్టాలన్నారు. దీనితో పాటు చిన్న, పెద్ద కమేలాలకు సంబందించి కూడా డిపాజిట్ రూ. 5వేలు వీటితో పాటు ఆస్థి ధృవీకరణ కింద రూ.25వేలను ఉంచాలన్నారు. గ్రామ పంచాయితీ నోటిఫికేషలోని షరత్తులకు, నిబంధ నలకు లోబడి వేలం పాటదారులు వేలం పాటలో పాల్గొనవచ్చాన్నారు. ఈ వేలంలో పాటలు దక్కించుకున్న వారు పాడిన మొత్తంను ఒకే సారి పంచాయితీకి చెల్లించవలెనని, ఇతర వివరాలకు పంచాయితీ కార్యాలయపు పనివేళల్లో సంప్రదించాలని సూచించారు. ఈ వేలాలను దక్కించుకున్న వారు 2026 ఏప్రిల్ 1 తేది నుండి 2027 మార్చి 31 వరకు వేలాలను కొనసాగించాల్సి ఉంటుందని తెలిపారు..

చేపల పెంపకం వేలం పాట మరోసారి వాయిదా..

కోసిగి, మార్చి 24, ప్రభాతవార్త : కోసిగి గ్రామ సమీపంలో ఉన్న పులికనుమ చెరువులో చేపలను పెంచి వాటిని విక్రయించేందుకు గానూ ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా నిర్వహిస్తున చేపల వేలం పాటను మరోసారి వాయిదా వేసినట్లు మత స్య శాఖ సహాయ సంచాలకులు నాగరాజు తెలిపారు.. చెరువులో చేపలను పెంచి విక్రయించేందుకు తమకు కనీసం ఆరు నెలల నుండి 9 నెలల పాటు సమయం కావాలని, చెరువులో చేప పిల్లలను వదిలి పెంచేందుకు అవి బలంగా పెరగాలనా న్నరు.. ముఖ్యంగా మూడు నెలలు తమకు సరిపోవని, కాల పరిమితిని పెంచాలని డిమాండ్ చేసారు.. దీంతో కనీసం ధరవత్తు చెల్లించేందుకు కూడా ఎవరు ముందుకు రాలేదు సరి కదా.. కనీసం ఈ వేలం పాట జరగుతున్న సమయంలో వేలం పాటలో ఎవ్వరు కూడా పాల్గొనలేదు.. ఈ చేపల పెంపకం వేలం పాటను మరోసారి వాయిదా వేస్తున్నట్లు మత్స్యశాఖ అధికారి నాగరాజు ప్రకటించారు.. తిరిగి ఈ వేలం పాటను ఎప్పుడు వేయాలో జిల్లా మత స్య శాఖ అధికారుల సూచనల మేరకు అప్పుడు ప్రకటిస్తామని తెలిపారు..

చలివేంద్రం ప్రారంభం..

కోసిగి, మార్చి 24, ప్రభాతవార్త : వేసవి పాదచారులకు కాస్తా ఉపశమనం కలిగించేందుకు వారికి దాహార్తిని తీర్చేందుకు గానూ మేజరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రంను ప్రారంభించారు..ఆదోని డివిజన్ అభివృద్ధి అధికారి బాలకృష్ణయ్య, గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మల ఆధ్వర్యంలో ఈ చలివేంద్రంను ప్రారంభించారు.. సీనియర్ నాయకులు మాణిక్యరాజు, టీడీపి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి తోవి రామకృష్ణ, హోళగుంద కోసిగయ్య, సింగల్ విండో అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, డిప్యూటి ఎంపిడివో ఈశ్వరయ్యస్వామి, సాతనూరు కోసిగయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ చింతలగేని నర్సా రెడ్డి, వార్డు సభ్యులు రాముడు, వక్రాణి వెంకటేశ్వర్లు, సంజిపోగు రాజేష్, అరివిల్లి వీరేష్, పాల్గొన్నారు.

మూల పెద్దమ్మ హుండీ లెక్కింపు

గడివేముల, మార్చి 24, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన మూల పెద్దమ్మ హుండీ లెక్కింపు మంగళవారం చేపట్టినట్లు ఈఓ హనుమంతరావు తెలిపారు. ఆలయ ఆవరణలో తాత్కాలిక హుండీ లెక్కించినట్లు చెప్పారు. హుండీ లెక్కింపు ద్వారా రూ.45,852 ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి నాగప్రసాద్, చైర్మన్ దేశం రమణారెడ్డి, సిబ్బంది వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సుంకులమ్మవ్వ ఆలయ పెయింట్ పనులకు ఆర్థిక సాయం



హొళగుంద, మార్చి 24, ప్రభాతవార్త; మండలంలోని లింగంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సుంకులమ్మవ్వ ఆలయ పెయింట్ పనులకు రూ.11 వేలను సాయాన్ని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద్‌గౌడ్ అందించారు. గ్రామంలో ఉన్న ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అందంగా మార్చేందుకు ఆయన ముందుకు రావడం సంతోషకరమని ఎస్సీ కాలనీ వాసులు, గ్రామపెద్దలు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా లింగంపల్లి గ్రామ ఎస్సీ కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లమోయిన్, లింగంపల్లి టీడీపీ సీనియర్ నాయకులు శేషగిరి, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ హెచ్.మల్లయ్య పాల్గొన్నారు.

ఆర్డీటీ సంస్థ లైసెన్సు రెన్యూవల్ చేయడం శుభదాయకం

ఆదోనిటౌన్, మార్చి 24, ప్రభాతవార్త; కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల వరప్రదాయని ఆర్‌డీటీ సంస్థ యొక్క (ఎఫ్‌సీఆర్ఏ)ను లైసెన్సును రెన్యూవల్ చేయించేందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేశారని టీడీపీ కర్నూలు జిల్లాధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆర్‌డీటీ సంస్థ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు నిర్వహించిందన్నారు. అలాంటి ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సీఆర్ఏను రెన్యూవ్ చేయించడం సంతోషంగా ఉందన్నారు.

మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ఆస్పరి,మార్చి 24,ప్రబాతవార్త: మండల పరిదిలోని పుటుకలమర్రి దగ్గర ఉన్న ఏపి మోడల్ స్కూలులో జూనియర్ కళాశ్శాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఏప్రిల్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ షమీల తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతు మోడల్ స్కూల్లో జూనియర్ కళాశాల నందు ఎంపిసి, బైపిసి,ఎంఈసి, సిఈసి గ్రూరులు ఉన్నాయన్నారు. ఇంటర్మీడియెట్ చేరేందుకు ఓసీచ బీసీలకు రూ.200లు, ఎస్సీ ఎస్టీలకు రూ.150లు రుసుము చెల్లించి అన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

మిడుతూరు,మార్చి 24,ప్రభాతవార్త: మండల కేంద్రమైన మిడుతూరులోని సామాజిక కేంద్రం నందు ప్రపంచ, క్షయ నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టీబీ బ్యాక్టీరియాను కనుగొన్నటువంటి ప్రముఖ శాస్త్రవేత్త రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్. అశ్విన్ మాట్లాడుతు మూడు వారాలకు పైగా దగ్గు జ్వరం ఉన్నట్లు అయితే అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు పిహెచ్‌సిలలో సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, యు.పి.ఎస్.సి లలో పరీక్షలు చేయించుకొని తగు మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించ వచ్చని తెలిపారు. డాక్టర్,సారా మాట్లాడుతు ఈ క్షయ వ్యాధి గాలి ద్వారా వ్యాపించే అంటు వ్యాధని, వ్యాది సోకిన వారు తప్పని సరిగా ఆరు మాసాలు తప్పని సరిగా మందలు వాడాలని వారు సూచించారు. వ్యాది గ్రస్తులకు ప్రభుత్వం పౌష్టికాహారం కోసం నెలకు రూ.1000లు ఆర్థిక సహాయం చేస్తోందని వారు తెలిపారు. ల్యాబ్ టెక్నిషియన్ సత్యనారాయణ, ఫార్మసీ ఆఫీసర్ శ్రీజ, స్టాఫ్‌నర్స్ ప్రవాంతి, శ్యామలమ్మ, సువేద పాల్గొన్నారు. **టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్‌కు ఉత్తమ అవార్డు:** ప్రపంచ క్షయ వ్యాది దినోత్సవం సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ ఉపేంద్ర యాదవ్ ఉత్తమ అవార్డు దక్కింది. ఈ అవార్డును జిల్లా క్షయ నివారణ అధికారిణి శారద, జిల్లా కో-ఆర్డీనేటర్ లలిత చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఏపి ఎన్జీవో సంఘం కార్యదర్శి ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎంపిడిఓ అవినీతిపై జడ్పీ సీఈఓ విచారణ

తుగ్గలి,మార్చి 24,ప్రభాతవార్త: మండల పరిషత్ అభివృద్ధికారి విశ్వమోహన్ అక్రమాలకు పాల్పడద్దారన్న ఫిర్యాదుల మేరకు మంగళవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నసరారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో అకస్మిక విచారణ చేపట్టారు. ఎంపిడివో తన అధికార ధుర్వినియోగానికి పాల్పడ్డారని ముఖ్యంగా ప్రభుత్వ వాహనాల మెయింటెన్స్ పేరుతో నిధులు దారి మళ్ళించారనే ఆరోపణలు వచ్చాయి. అలాగే మండల పరిదిలోని పనుల కోసం నాసిరకం పైపులను కొనుగోలు చేసి నిధులను దుర్వినియోగంచేశారంటూ ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో నసరారెడ్డి మాట్లాడుతు అందిన ఫిర్యాదుల మేరకు ప్రాథమిక విచారణ చేపట్టామన్నారు. వాహానాల మరమ్మత్తులు పైపుల కొనుగోలుకు సంభందించిన రికార్డులను క్షుణ్ణంగా పరివీలించినట్లు ఆయన పేర్కొన్నారు. విచారణ అనంతరం పూర్తిస్థాయి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఉద్యోగులు ఉపాధ్యాయుల పీఆర్సీ,డిఏ బకాయిలు చెల్లించాలి

నందికొట్కూరు,మార్చి 24,ప్రభాతవార్త: ఉద్యోగుల, ఉపాధ్యాయుల పీఆర్సీ, డి.ఏ.బకాయిలు మెమో 57ను అమలు చేయాలని కోరుతు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు నిరాహార దీక్ష చేశారు. మంగళవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి మాట్లాడుతు గత ప్రభుత్వంలో 11వ పీఆర్సీ బకాయిలు, డిఏలు మంజూరు ఆర్థిక బకాయిలు చెల్లించడంలో వ్యవహారించిప తీరు వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురికావలసి వచ్చిందని, అప్పుడు అనేక పోరాటాలు చేసి పోలీసుల కేసులు ఎదుర్కోవలసి వచ్చిందని ఆయన తెలిపారు. తహాసిల్దార్ బి.శ్రీనువాసులు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నరాజు, ఎం.శ్రీనువాసులు, పి.శ్రీనువాసులు, తిరుమలయ్య, వాసు, సుదర్శన్, రంగస్వామి, ఖాజాబాషా, మధుకుమార్, జగదీష్ పాల్గొన్నారు.

28న మందకృష్ణ మాదిగ రాకను జయప్రదం చేయండి

ఆస్పరి,మార్చి 24,ప్రబాతవార్త: ఈ నెల 28న పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామంలో డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కొరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డుగ్రహీత మందకృష్ణ రాకను జయప్రదంచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ దుమ్మ చిన్న వెంకటేశ్వర్లు మాదిగ పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎస్సీ కాంప్లెక్స్‌లో పోష్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సేవలు మరువ లేనివని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతన్న మందకృష్ణకు ఘన స్వాగతం పలకాలని ఆయన తెలిపారు. మండల నాయకులు పులికర్ణాకర్, చిన్నమానంది, జయపాల్, తాయన్న, హానుమంతు, శివ పాల్గొన్నారు.

హెచ్.పి.వి. క్యాన్సర్ వ్యాక్సిన్ కు విశేష స్పందన

పత్తికొండ,మార్చి 24,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం నిర్వహించిన హెచ్.పి.వి.క్యాన్సర్ కార్యక్రమానికి పిల్లలు వారి తల్లిదండ్రులతో భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్. సుజాత మాట్లాడుతు దాదాపు 35 మంది బాలికలకు ఈ రోజు వ్యాక్సిన్ వేయడం జరిగిందని, 14 సంవత్సరాల నడుస్తున్న బాలికలు ఎలాంటి అపోహాలు లేకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని , ప్రతి రోజు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ వేయించుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సాయిబాబా, ప్రకాష్, వరలక్ష్మి, ఏఎన్ఎంలు శ్రీకాళ చాముండి, రోజా ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రజలకు చేసిన మంచి పనులే చిరకాలం గుర్తుంటాయి



గోనెగండ్ల, మార్చి 24, ప్రభాతవార్త : పదవులు శాశ్వితం కావు ప్రతి ఒక్కరు మాజీలు కావలసిందే అయితే తమ పదవిలో ఉండగా ప్రజలకు చేసిన మంచి పనులు,సేవలు మాత్రమే చిరకాలం గుర్తుంటాయని ఎంపీపీ నసూరుద్దీన్, ఎంపీడీవో మణిమంజరి అన్నారు.మంగళవారం ఎంపీడీవో సమావేశం భవనం నందు మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లకు శాలువలు కప్పి,పూలమాలవేసి ఘనంగా ఎంపీడీవో,ఎంపీపీ సన్మానించారు. వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదిన సర్పంచ్ ల పదవికాలం ముగుస్తుందని వారు అన్నారు.ఈ ఐదేళ్ల పదవి కాలంలో మండలంలోని సర్పంచ్‌లు అధికారులకు అన్ని విధాల సహకరించారని తెలిపారు. పదవిలో ఉన్న లేక పోయిన మిమ్ములను ఎల్లప్పుడు గౌరవిస్తామని వారు తెలిపారు. సన్మాన కార్యక్రమం లో కొంతమంది సర్పంచ్‌లు బావోద్వేగానికి గురయ్యారు.వారిని ఎంపీడీవో ఓదార్చారు.

డౌన్ సిండ్రోమ్‌పై అవగాహన సదస్సు



ఆదోనిలీగల్, మార్చి 24, ప్రభాతవార్త; డీఈఐసీ, ఆదోనిలో డౌన్ సింద్రోమ్ అవగాహన కార్యక్రమం నిర్వహణ మంగళవారం చేపట్టారు. ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వేన్షన్ సెంటర్ ఆదోనిలో డౌన్ సింద్రోమ్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డౌన్ సింద్రోమ్ ఉన్న పిల్లలు పాల్గొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. డా.నవీన్‌కుమార్ (శిశు వైద్య నిపుణుడు), డా.సంహిత (మెడికల్ ఆఫీసర్) డౌన్ సింద్రోమ్ గురించి, దాని కారణాలు, ప్రారంభ దశలో గుర్తించే విధానం, పిల్లల్లో కనిపించే లక్షణాల గురించి వివరంగా తెలియజేసి, ఎలా మెరుగు పరచవచ్చో వివరించారు. సరైన థెరపీల ద్వారా పిల్లల అభివృద్ధిని ప్రోత్సహించి వారి సంపూర్ణ సామర్థ్యాన్ని సాధించడానికి సహాయ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు సమాజంలో డౌన్ సింద్రోమ్‌పై తొందరగా గుర్తింపు, జోక్యం, సహాయక సంరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. డీఈఐసీ సిబ్బంది పాల్గొన్నారు

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

ఆత్మకూరు, మార్చి 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొట్టాల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి. చెంచు గిరిజనులకు గ్రామ ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, గల్ల పడడం, సాయంత్రం పూట జ్వరం రావడం మొదలైన లక్షణాలు ఉంటే తప్పనిసరిగా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గల్ల పరీక్ష చేయించుకుని వైద్యాధికారిచే వ్యాధి నిర్ధారణ చేయించుకొని ఆరు నెలల పాటు ఉచితంగా మందులు తీసుకొనవలెనని తెలిపారు. కొట్టాల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజలకు కావలసిన ఆరోగ్య సేవలు అందించేందుకు సిబ్బంది ముందు ఉంటారని తెలియజేశారు ముఖ్యంగా వేసవికాలంలో అధిక వేడిమితో అనవసరంగా ప్రజలు బయట తిరగకుండా తప్పనిసరిగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి , హెల్త్ సూపర్వైజర్ శ్రీమతి సరోజ , ల్యాబ్ టెక్నీషియన్ కరుణాకర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

టంగుటూరులో పెద్దమ్మతల్లి 16వ రోజు పండుగ

బనగానపల్లె, మార్చి 24, ప్రభాతవార్త : బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన పెద్దమ్మతల్లి 16వ రోజు పండుగను గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం టంగుటూరులో పెద్దమ్మతల్లి దేవర నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అందులో భాగంగా ఈనెల 26 తేదీ గురువారం 16వ రోజు పండుగను గ్రామ ప్రజలు విశేషంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా రైతు సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అఖిల భారత ఒంగోలు జాతి వృషభరాజులచే బల ప్రదర్శనలు, బండలాగుడు పందెములు పెద్దమ్మతల్లి కమిటీ, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించనున్నారు. ఈ పోటీలలో పాల పండ్లు (ఆరు ఆరు పండ్ల సైజు) గల వృషభరాజులకు మాత్రమే బండలాగుడు పందెముల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. **బహుమతులు ఇలా ఉన్నాయి:** మొదటి బహుమతి: 60,000లు రెండవ బహుమతి: 40,000లు మూడవ బహుమతి:30,000లు నాలుగో బహుమతి: 20,000లు ఐదో బహుమతి: 15,000లు ఆరవ బహుమతి: 10,000లు ఏడవ బహుమతి: 8,000లు ఎనిమిదవ బహుమతి: 5,000 లు బండలాగుడు పందెముల్లో గెలుపొందిన వృషభరాజులకు పై విధంగా కనబరిచిన విధంగా బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. పెద్దమ్మతల్లి పండుగకు వచ్చే భక్తుల కోసం మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే దాతల సహకారంతో చల్లని మజ్జిగను కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బండలాగుడు పందెములను తిలకించేందుకు ప్రతి సంవత్సరం ప్రక్క గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతారని నిర్వాహకులు వెల్లడించారు.

ప్రభుత్వ వైద్యశాల నిర్మాణానికి స్థలం విరాళం

బనగానపల్లె, మార్చి 24, ప్రభాతవార్త : బనగానపల్లె మండలంలోని పసువల గ్రామంలో ప్రభుత్వ వైద్యశాల నిర్మాణానికి గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చారు. మఠం రామలింగయ్య శాస్త్రి కుమారులు మఠం విశ్వనాథశాస్త్రి, మఠం సిద్ధరామస్వామి 7 సెంట్ల స్థలాన్ని విరాళంగా అందజేశారు. మంగళవారం గ్రామ పెద్దలు ఎస్.జనార్దన్ రెడ్డి, ఎన్. రామస్వామి, మొట్టి రామదాసు, మధుసూదన నాయుడు,నాగశేఖరప్ప, రామయ్య, పి. నాగరాజు, నాగలింగమయ్య, బాల నాయుడు, పరమేశ్వరప్ప తదితరులు దాతలను ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రస్తుతం కర్నూలులో నివాసం ఉంటున్న మఠం విశ్వనాథ శాస్త్రి, మఠం సిద్ధ రామస్వామి తమ స్వగ్రామంపై ఉన్న అభిమానంతో వైద్యశాల నిర్మాణానికి 7 సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారని తెలిపారు. అంతే కాకుండా, ఆ స్థలాన్ని ప్రభుత్వానికి సొంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేసి అందజేస్తామని దాతలు హామీ ఇచ్చినట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడిన దాతలకు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం

బనగానపల్లె, మార్చి 24, ప్రభాతవార్త : బనగానపల్లె డివిజన్ స్థాయి పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారంబనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న బీసీ గురెడ్డి సమావేశ మందిరం (షెడ్డులో) నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ.ఎన్. పక్కిర రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు కట్టెల రామసుబ్బయ్య, జిల్లాకార్యదర్శి ఎం.లింగస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. రామయ్య,సహ అధ్యక్షులు డి.గఫార్ హాజరయ్యారు. 75 సంవత్సరాలు పూర్తిచేసు కున్న సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యదర్శి కె.శంకర్‌రెడ్డి తన వార్షిక నివేదికను సమర్పించారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా, రాష్ట్ర నాయకులను కోరారు. ఎన్నికల అధికారి శ్రీ ఎం.సుబ్బరాయుడు సమక్షంలో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ నూతన కార్యవర్గం ఎన్నికైన వారు **అధ్యక్షుడు:** శ్రీ ఐ.ఎన్. పక్కిర రెడ్డిసహ **అధ్యక్షుడు:** డి. శ్రీనివాసరావు **ప్రధాన కార్యదర్శి:** కుడాల శంకర రెడ్డి ఆర్థిక కార్యదర్శి: సి. బాలస్వామి **ఉపాధ్యక్షులు:** కె.వి. రామయ్య, ఈ. వెంకట రమణ, వై. రామచంద్ర రెడ్డి, కె. వెంకట రాముడు, ఎస్. ఎం.డి. ఇస్మాయిల్ **కార్యదర్శులు:** ఆర్. మహబూబ్ సాహెబ్, ఎం. నాగమణి, ఎస్. ఎం.డి. హనీఫ్, డి. నాగరాజు, ఎస్. ఎం. ఇబ్రహీం గౌరవ అధ్యక్షులుగా జి.ఎం. నాయక్‌ను నియమించారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి

డోన్, మార్చి 24, ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య డిమాండ్ చేశారు మంగళవారం మున్సిపల్ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యా లయం వరకు ర్యాలీగా వచ్చి తాసిల్దార్ కార్యాలయం ముందర ఆందోళన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు సూపర్ సిక్స్ పథకాలలో కీలకమైన పేదలందరికీ ఇల్లు పథకాన్ని అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు స్థలము ఇచ్చి నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు వారు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేకపోతే పేద ప్రజలను కలుపుకొని ఆందోళనకు దిగుతామని వారి హెచ్చరించారు. సిపిఐ మండల కార్యదర్శి నారాయణ హుస్సేన్ పీరా పట్టణ కన్వీనర్ కే నాగరాజు ఎన్ రామ్మోహన్ అబ్బా స్ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ప్రమీలమ్మ లక్ష్మీదేవి అమృత రెడ్డి ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పృథ్వీ కుమార్ పార్టీ నాయకులు కొండయ్య పాపారాయుడు నాగరాజు చిన్న రంగన్న గోపాల్ అక్బర్ పాల్గొన్నారు.

పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలిని..

కర్నూలు, మార్చి 24, ప్రభాతవార్తప్రతినిధి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పేద ప్రజలకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని అలాగే వారి ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు ఈ ఆందోళన కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కే రామాంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రచార సభలలోభాగంగా సీఎం చంద్రబాబు నాయుడు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేనిచో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలందరినీ ఏకం చేసి కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని మీ ఓటమికి మీరే కారకులు అవుతారని, రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించేంతవరకు పేదలు నివసిస్తున్న బాడుగ ఇండ్లకు ఇంటి అద్దె ప్రభుత్వమే చెల్లించాలని జీవో నెంబర్ 23ని సవరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారిశ్రామిక వ్యక్తులకు 99 పైసలకే ఎకరం భూమిని కట్ట పెట్టినప్పుడు మీరు అధికారంలో ఉండడానికి కారణమైనటువంటి ప్రజలు నివసించడానికి రెండు సెంట్లు స్థలం ఇవ్వడానికి మీకేం నొప్పి అని గట్టిగా హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం నగర సహాయ కార్యదర్శి సి మహేష్ దంభోలం శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, స్థలాలు లబ్ధిదారులు ఈ ఆందోళన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం నిర్వహణ



కర్నూలు హాస్పిటల్, మార్చ్ 24, ప్రభాతవార్త : ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా కర్నూలులో ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ గారు ఆకుపచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి కర్నూలు వైద్య కళాశాల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, డాక్టర్ కే. వెంకటేశ్వర్లు, డాక్టర్ సీ.ఎస్.కె. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. క్షయవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించి, ప్రజలు ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ నిర్మూలన కార్యక్రమంలో ఎంపికైన గ్రామపంచాయతీల సర్పంచులకు బహుమతులు అందజేసి, పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు సిబ్బందిని సత్కరించారు.

04 page 25_04 page 25.qxd 24-03-2026 PM 10:44 Page 1

కలెక్టర్ నిధులతో.. ఆర్వోవాటర్ ప్లాంట్ ప్రారంభం

– జిల్లా కలెక్టర జి రాజకుమారి

నంద్యాల, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధిః

లారీ డ్రైవర్లకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర జి రాజకుమారి తెలిపారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు నంద్యాల పట్టణంలోని విజయ పాల డేయిరీ సమీపంలో రూ.2.40 లక్షల వ్యయంతో గంటకు 1000 లీటర్ల (ఎల్పీహెచ్) సామార్థ్యం గల అధునిక ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా గత జనవరి 31న లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్స్వ ముగింపు కార్య క్రమంలో పాల్గొన్నపు ్పడు డ్రైవర్లు శుద్ధమైన

తాగునీటి అవసరాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. వారి అవసరాన్ని ప్రాధాన్యగా తీసుకొని తక్షణమే ఆర్వో ప్లాంట్ మంజూరు చేసి నిర్ణిత గడువు లో పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ ఆర్వోప్లాంట్ ద్వా ఆర లారీ, ఆటో డ్రైవర్లకు మాత్రమే కాకుండా సమీప ప్రాంత ప్రజలకు కూడ శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో కూడ ప్లాంట్ నిర్వాహణలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర ్భంగా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార ్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సబ్యులు పాల్గొన్నారు.

ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ
లైసెన్సు రెన్యూవల్ చేయడం పట్ల హర్షం

– సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌కు కృతజ్ఞతలు

దేవనకొండ, మార్చి 24, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల వరప్రదాయని ఆర్‌డీటీ సంస్థ యొక్క (ఎఫ్‌సీఆర్ఏ)ను లైసెన్సును రెన్యూవల్ చేయించేందుకు సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేశారని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి

నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆర్‌డీటీ సంస్థ రాష్ట్రంలో అనాథలకు అనాథ ఆశ్రయాలు, వికలాంగులకు, పరికరాలు, విద్యాలయాలు, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ వైద్యం అందేలా వైద్యాలయాలు, రైతులకు డ్రిప్పు ఇరిగేషన్ పరికరాలు, పండ్లతోటల పెంపకం, క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించడం, అలాగే క్రీడా మైదానాలు నిర్మించడం, విద్యలో రాణిస్తున్న పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం ఇలా అనేక సంక్షేమ పథకాలు నిర్వహించిందన్నారు. అలాంటి ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సీఆర్ఏను రెన్యూవ్ చేయించడం సంతోషంగా ఉందన్నారు.

టీబీముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహన

కర్నూలు హాస్పిటల్ మార్చ్ 24 ప్రభాతవార్త :

కర్నూలు మెడికల్ కాలేజీ నూతన లెక్చర్ గ్యాలరీలో టీబీముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025 నాటికి దేశాన్ని క్షయ రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నాయని తెలిపారు. క్షయ వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించి, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా మరణాలను పూర్తిగా తగ్గించవచ్చని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ రోగులకు ఉచిత వైద్యం, పౌష్టికాహార సహాయం అందుబాటులో ఉన్నాయని, బాధితులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్త డాక్టర్ జుప్రుల్లా మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి పూజలు చేసిన బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి

డోన్ మార్చి 24 ప్రభాతవార్త :

డోన్ మండల పరిధిలోని కొత్త బురుజు గ్రామంలో వెలిసిన పెద్దమ్మ తల్లి దేవర సందర్భంగా రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారి తనయుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి మంగళవారం పెద్దమ్మ తల్లికి పూజలు చేసి అనంతరం గ్రామంలో ఉన్నటువంటి వైసిపి నాయకులు కార్యకర్తలు ఇళ్లకు వెళ్లి సంతోషపరిచారు ఆయన వెంట మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి బొబ్బల శివరామిరెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తిరుమలరెడ్డి ఉరుకుంద హరి చంద్ర రంగనాథ్ రెడ్డి తిమ్మయ్య మోహన్ రెడ్డి చిన్న పూజల రామచంద్రారెడ్డి కమతం భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ నారాయణ చిన్న నాయుడు రామంజి కొత్త బురుజు రామచంద్రయ్య మేఘనాథ్ రెడ్డి కొత్త బురుజు రవి కాసిం పాలమన్నారు

సూపర్ సిక్స్ పథకాలు
అమలు చేయాలి

మహానంది, మార్చి 24, ప్రభాతవార్తఃి

ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సీపీఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు మహానందిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎదుట రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో భాగంగా మండల కార్యదర్శి సామేలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలుచేయాలని కోరారు. అర్హులైన పేదలకు గ్రామంలో 3 సెంట్ల ఇంటిస్థలాన్ని ఇవ్వాలని కోరారు. దళితులకు స్మశాన స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు. అబ్బిపురం చెంచుకాలనీ వారికి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. ఈకార్యక్రమంలో సహాయక కార్యదర్శి శ్రీనివాసులు, లక్ష్మణ్, దస్తగిరి, గురుమూర్తి, లక్ష్మయ్య, వెంకటరామిరెడ్డి, నరసింహా, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో కేబుల్ కనెక్షన్ మార్పిడితో ఉద్రిక్తత..!

ఆళ్లగడ్డ, మార్చి 24, ప్రభాతవార్తఃి

ఆళ్లగడ్డ పట్టణంలోని విద్యానగర్‌లో టీడీపీ నాయకులు ఎవి సుబ్బారెడ్డికి సంబంధించిన కేబుల్ కనెక్షన్‌లను గుర్తుతెలియని వ్యక్తులు మార్చడంతో మంగళవారం ఆళ్లగడ్డలో ఉద్రిక్తత నెలకొంది. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేబుల్ కనెక్షన్ మార్పిడిని పరిశీలించి యధావిధిగా కేబుల్ కనెక్షన్లు సరిచేయించారు. విషయం తెలుసుకున్న ఎవి సుబ్బారెడ్డి ఘనట స్థలానికి చేరుకోవడానికి రాగ రూరల్ సిఐ బివి రమణ, కోవెలకుంట్ల సిఐ హనుమంత నాయక్, ఎస్ఐలు చిన్నపేరయ్య, శ్రీనివాస్‌గౌడ్, వరప్రసాద్‌లు ఎవి సుబ్బారెడ్డి ఆంధ్ర బ్యాంకు రోడ్డు వద్దనే అపి సర్దిచెప్పి వెనక్కు పంపారు. ఈసంఘటనపై ముందుగా ఊహించిన ఎవి సుబ్బారెడ్డి ఏఎస్సీ జా వలికి ముందస్తు సమాచారం అందించడంతో పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టిగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అనుచరులు మా కేబుల్ కనెక్షన్ మార్చడం చాల దుర్మార్గమని పేర్కొన్నారు. ఒకరి ప్రైవేట్ ఆస్తిపై దౌర్జన్యంగా లాగేయాలని ప్రయత్నించడం హేమయమైన చర్య అన్నారు. ప్రజా సేవ చేయాలనుకుంటే ఉచితంగా చేయాలని, లేకుంటే తమకంటే తక్కువ ధరకు అందించాలని సూచించారు. అలా కాకుండా దౌర్జన్యంగా అరాచకాలు చేసి ప్రజల్లో భయాందోళన కలిస్తే సహించేది లేదన్నారు.

ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు..మహర్దశ..!

: ఎమ్మెల్యే చొరవతో..మెరుగైన వైద్య సేవలు

: రోగులకు శుద్ధ జలాలు అందించేందుకు కృషి

: వైద్య రంగం అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీకారం

ఆత్మకూరు మార్చి 24

ప్రభాతవార్త :

ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు సొంత నిధులతో వైద్యశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నారు నియోజకవర్గం ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక శుద్ధ జలాల ఆర్వో ప్లాంట్లను ఏర్పాటుచేసి వైద్యశాలకు వచ్చే రోగులకు మంచినీటి అందించేందుకు అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నారు ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు 30 పడకల వైద్యశాలలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్స్‌రే ప్లాంటు వివిధ రోగాలకు సంబంధించిన వ్యాధిగ్రస్తులకు కావాల్సిన మెలిక సదుపాయాలు కల్పిస్తూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న

సిబ్బందిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వైద్యశాలలో ఎప్పటికప్పుడు ఉన్నత వైద్య అధికారులతో వైద్యశాల స్థితిగతులు తెలుసుకొని రోగులకు తక్షణమే పరిష్కార మార్గం చూపించడంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు ఎన్నో దశాబ్దాల నుంచి అభివృద్ధికి నోచుకోని ఈ వైద్యశాలకు ఎమ్మెల్యే సొంత నిధులతో ప్రత్యేక శుద్ధ జలాల ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం వైద్యశాలలో సిబ్బంది కొరత మోలిక సదుపాయాలపై అతి త్వరలోనే ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించుకుంటున్నట్లు సమాచారం ప్రస్తుతం కొత్తపల్లి, పాములపాడు, ఆత్మకూరు, వెలుగోడు, మండలాల ప్రజలకు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన అందించి వైద్యశాల అభివృద్ధికి కావలసిన మోలిక సదుపాయాలు ఖాళీ ఉన్న సిబ్బందిని నియమించడం తోపాటు ప్రభుత్వ వైద్యశాలకు అభివృద్ధి కి తోడ్పాటునందిస్తూ వైద్యశాలకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో వైద్యశాల రూపురేఖలు మార్పు చేసేందుకు మహర్దశ తిరిగిందని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకోవడం విశేషంగా మారింది ఎమ్మెల్యే సొంత నిధులతో ఎన్నో సంవత్సరాల నుంచి వైద్యశాలకు వచ్చే రోగులకు శుద్ధ జలాలు అందించడంలో ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

సేవా పథంలో విద్యా దాత.. డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి

: అన్నదానం, ఆలయాల అభివృద్ధి, గ్రామాల దత్తతతో సేవా స్ఫూర్తి

కర్నూలు విద్య మార్చి 24 ప్రభాతవార్త :

ప్రముఖ విద్యావేత్త, కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి 70వ ఏట అడుగు పెడుతున్న సందర్భంగా, ఆయన సేవా కార్యక్రమా లకు మరింత ఊతమిచ్చారు. ఉల్చాల రోడ్డులోని వీకర్ సెక్షన్ కాలనీలో వీరాంజనేయ స్వామి ఆలయానికి రూ.1.16 లక్షలు విరాళంగా అందించారు. ధూపాడ లోని శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల పునరుద్ధరణకు సుమారు రూ.3 లక్షలు కేటాయించారు.లక్ష్మీపురంలో ఎన్నాళ్లుగానో పూర్తి కాకుండా ఉన్న కళ్యాణ మండప నిర్మాణానికి అంగీకరించినట్లు తెలిపారు. గ్రామంలోని వాకిలి నిర్మాణానికి సుమారు రూ.10 లక్షలు ఖర్చవుతాయని పేర్కొంటూ, ఆ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బెస్తవారి ఆలయ శిఖర నిర్మాణానికి కూడా సహాయం అందించనున్నట్లు వెల్లడించారు.పి4 పథకం కింద లక్ష్మీపురం, ధూపాడు గ్రామాలను దత్తత తీసుకుని సుమారు రూ.40 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.



ధూపాడలో అవసరమైన కుళాయిల ఏర్పాటు కూడా చేపడతామని తెలిపారు. కర్నూలు కలెక్టరేట్, ప్రభుత్వ ఆసుపత్రి, పలు అనాధ ఆశ్రయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు ఆహారం అందిస్తూ సేవా భావాన్ని చాటారు.ఈ సందర్భంగా డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా నేర్పడమే మా లక్ష్యం. గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్యా వసతులు మరింతగా అందించేందుకు కృషి చేస్తాము" అని పేర్కొన్నారు.జిల్లాలోని రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు, వివిధ సంఘాల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా రంగంలో విశేష సేవలందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆకాంక్షించారు.

శ్రీ రామనవమి వేడుకలు

కర్నూలు సీటీ మార్చి 24ప్రభాతవార్త :

కర్నూల్ నగరం నందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమం 2 రోజులు ఉంటుంది మొదటి రోజు అనగా 26.3.26 గురువారము పూల బజారులో ఉన్న చిన్నమ్మ వారి శాలలో ఉ.9.00 పసుపు మరియు తలంబ్రాల సేవ10: 00 తిరుమాంజన సేవా అనగా (అయ్యవారిని పెళ్ళికొడుకుగా అమ్మవారి పెళ్ళికూతురుని చేయుట) అలాగే 27.3.26 శుక్రవారం కర్నూల్ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ నందు సా.5.00 సాంస్క ృతిక కార్యక్రమాలు 6.30 శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల విందుగా ఏర్పాటు చేయడమైనది కనుక యావత్ భగవత్ బంధువులు హిందూ బంధువులందరూ వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణమును వీక్షించి అనంతరం పానకము వడపప్పు ప్రసాదం స్వీకరించవలసిందిగా మనవి ఈ కార్యక్రమానికి శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ మోక్షసుడు గారు అధ్యక్షులు కృష్ణన్న గారు కార్యదర్శి నాగోజి, కోశాధికారి కల్కి మురళి అవోపా నాగేశ్వరరావు, రఘు,అచ్చి,గోపి, మున్నగవారు పాల్గొన్నారని ఉపాధ్యక్షులు కీ.బి.మహాబలేష్ సజ్జనార్ తెలిపారు.

కూతుర్లను చూడడానికి వెళుతూ పరలోకానికి వెళ్లిన తండ్రి

డోన్ మార్చి 24 ప్రభాతవార్త :

కన్న కూతుర్లను చూడడానికి వెళుతూ పరలోకానికి వెళ్లిన తండ్రి ఉదాంతం ఇది. వివరాలకు వెళితే గుండ్లకొండ గ్రామం దేవనకొండ మండలం కర్నూలు జిల్లా చెందిన శివ కేసి కౌలుట్ల 65 సంవత్సరాలు అనే వ్యక్తి డోన్ రైల్వే స్టేషన్ లోని ఒకటో నెంబర్ ప్లాట్‌ఫామ్ పై ట్రైన్ ఎక్కడానికి వెళ్తూ ప్రమాద వశాత్తు కింద పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ బిందు మాధవి తెలిపారు మృతునికి నలుగురు కుమార్తెలు ఒకరు కుమారుడు ఉన్నట్లు పేర్కొన్నారు ఇద్దరు కుమార్తెలు గుంటూరులోనూ ఇద్దరు కుమార్తెలు డోన్ లో ఉన్నట్లు సమాచారం డోన్ లో ఉన్న ఇద్దరు కుమార్తెలతో మాట్లాడి గుంటూరు కి వెళ్లడానికి మధ్యాహ్నం 2గంగాబాద్ టు గుంటూరు కు వెళ్లే ట్రైన్ ఎక్కడానికి వెళ్తూ ప్రమాదవశాత్తు ఆయన చెప్పు స్లిప్పయి బోర్లపడి మృతి చెందినట్లు తెలిపారు మృతుని కుమార్తెలను పిలిపించి మృతునీపై ఎటువంటి గాయాలు లేకపోవడంతో మృతునిపై మాకు ఎటువంటి అనుమానం లేదని మా తండ్రి గారినీ మాకు అప్పగించాలని రైల్వే ఎస్సై గారికి విన్నవించుకోగా మృతుని కుమార్తెతో రాయించుకొని మృతి చెందిన బాడీని కుటుంబ సభ్యులకు అప్పగించారు

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడి

– ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ మైలురాయి

కర్నూలు హాస్పిటల్ మార్చ్ 24 ప్రభాతవార్త

కర్నూలు టిడిపి ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు, పరిశ్రమలకు ఉత్తమ గమ్యస్థానంగా మారిందన్నారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన రాష్ట్రానికి గొప్ప మైలురాయిగా పేర్కొన్నారు. రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడితో లక్ష మందికి ఉపాధి కలగనుందని తెలిపారు. ఈ స్టీల్ ప్లాంట్ రెండు దశల్లో ఏర్పడి సంవత్సరానికి 17.8 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థంతో దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారంగా అవతరించనుందని చెప్పారు. 5465 ఎకరాల్లో గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్‌గా నిర్మాణం జరగనుందని వివరించారు. చంద్రబాబు నాయుడు విజన్, నారా లోకేష్ మిషన్ వల్ల కేవలం 20 నెలల్లోనే ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతుండగా, దానికి సహకరించాలని ప్రతిపక్షాలకు సూచించారు.

నంద్యాల కూరగాయల మార్కెట్ వేలం పాటలపై రాజకీయ నాయకుల దృష్టి.

: వేలం పాటలపై కన్నేసిన" ఆళ్లగడ్డ " ప్రాంతం

: ముగ్గురు ప్రధాన రాజకీయ నాయకుల అనుచరులు

: వేలం పాటలు సిండికేట్ కు చెక్ పడనుందా..

: ఈ రోజు వేలం పాటలు వాయిదా.

: రేపు వేలం పాటల్లో ఏమిజరగనుంది..

: వేలంపాటలో ఆళ్లగడ్డ కు చెందిన నాయకుల అనుచరవర్గం పాల్గొంటారా లేదా అనేది అందరిలో టెన్షన్,టెన్షన్..

నంద్యాల సీటీ ప్రభాత వార్త మార్చి 24 : నంద్యాల కూరగాయల మార్కెట్ వేలం పాటలు ఆసక్తి రేపుతున్నాయి.మార్కెట్ వేలం పాటలకు రాజకీయం రంగు పులుముకుంది.మున్సిపల్ ఎన్నికలే టార్గెట్ గా కూరగాయల మార్కెట్ వేలం పాటలు టార్గెట్గా మారిపోతుంది.నంద్యాల కూరగాయల మార్కెట్ వేలం పాటలు జరగకుండా కొందరు రింగు కావడంతో వేలం పాటలు వాయిదా పడుతున్న విషయం మూడేళ్లుగా చూస్తున్నాం.మున్సిపాలిటీకి పన్నులే ప్రధాన ఆదాయవనరులు.మున్సిపాలిటీకి ఆదాయం వస్తేనే అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉంటుంది.అధికారులు ఎన్నిసార్లు వేలం పాటలు పెట్టినా వేలం పాట ముందుకు సాగకపోవడంతో వాయిదాలు పడుతూనే వస్తుంది.ఈ నేపథ్యంలోనే ఆళ్లగడ్డ ప్రాంతానికి చెందిన ముగ్గురు ప్రధాన

రాజకీయ నాయకుల అనుచరుల దృష్టి వేలం పాటల పై దృష్టి పడినట్టు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ రోజు జరిగిన వేలం పాటలు నాటకీయంగా జరిగి,నాటకీయంగా వాయిదా పడిన సంగతి విదితమే.వాయిదా పడడంతో రేపు మధ్యాహ్నం వేలం పాటలు జరుపుతామని అధికారులు ప్రకటించినా వేలం పాటలు తిరిగి రద్దు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే..

నంద్యాల మున్సిపాలిటీలో ప్రతి ఏటా కూరగాయల మార్కెట్ వేలం పాటలు,పశువుల సంత,కూరగాయల మార్కెట్ ఖాళీ స్థలంలో సైకిల్,మోటార్ సైకిల్,ఇతర వాహనాలు పార్కింగ్ కు ఫీజు కు వేలం పాటలు జరిగేవి.వేలం పాటలు సజావుగా జరిగితే జీఎస్టీ కాకుండా మున్సిపాలిటీకి ప్రతి ఏటా దాదాపు కోటి రూపాయలు వేలం పాటల ద్వారా ఆదాయం వచ్చేది.గతంలో 20212022 లో 72 లక్షలు,2022 2023,20232024 లో ప్రతి ఏటా 61 లక్షల ప్రకారం కూరగాయల మార్కెట్ వేలం పాటల్లో మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేది.నటి నుంచి నేటి వరకు మూడేళ్లుగా వేలం పాటలు వాయిదా పడుతూ వచ్చేది.వేలం పాటల్లో పాల్గొనేవారు తనకు అనుకూలంగా నడుచుకుంటూ అందరూ రింగు కావడం,వేలం పాటలు వాయిదాలు పడుతూ వస్తుంది.వేలం పాటలు వాయిదా పడటంతో మున్సిపల్ రెవెన్యూ,అధికారులు సిబ్బంది పన్నులు వసూళ్లు చేసేవారు.దాదాపు ఏడాదికి 50 లక్షలు పై చిలుకు రావాల్సి ఉండగా అధికారులు,సిబ్బంది ఎంత వసూళ్లు చేసేది మాత్రం అడగొద్దు.అంతా గోప్యం,గోప్యం.వసూళ్లు చేసేది దండిగా చూపించేది తక్కువ అన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో మీడియా ఎన్నో సాక్ష్యాలతో బిల్లులో ఒక లెక్క,తీసుకునేది ఒక లెక్క అని సాక్ష్యాలతో వార్తలు రాసినా విషయం పాలకులకు విదితమే.పన్నులు సరిగా వసూళ్లు కాకపోవడం,కొందరు చేతి వారంతో

మూడేళ్లుగా మున్సిపల్ ఆదాయానికి గండి పడింది.ఈ నేపథ్యంలో ఈ రోజు మార్కెట్ వేలం పాటలు జరిగే విషయం ఎవరికి తెలియకపోవడం విశేషం.మీడియా కు సైతం ఈ రోజు ఉదయం హడావిడిగా వేలం పాటలు ఉన్నాయని ఫోన్ చేసి చెప్పేంతవరకు మీడియాకి చెప్పకపోవడం విశేషం.వేలం పాటల్లో పాల్గొనాలని అనుకున్నవారికి ఎలా తెలుస్తుంది.ఇదంతా ఆ వేలం పాటదారులు,అధికారులు ఎవరికి తెలియకుండా చేస్తున్నారనే గుస,గుస లు వినిపిస్తున్నాయి.వేలం పాటలు జరిగితే మున్సిపాలిటీకి ఆదాయం,జరగక పోతే అధికారులకు ఆదాయం అన్న చందంగా మారిపోయింది.ఈ రోజు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తాపత్రం అంతా వేలం పాటలు జరగాలని గతంలో వేలం పాటల మొత్తాన్ని బేరీజు వేసుకొని వాటిలో 25 శాతం తగ్గించి సర్కార్ పాట 48 లక్షల 70 వేలకు మొదలు పెట్టడంతో వేలం పాటలకు వచ్చిన ఆ ఇద్దరే కాసేపు నాలుగుసార్లు వేలం పాటల్లో ఏదో పాట పాడాలని చివరకు 48 లక్షల 90 వేల వద్ద నిలిపి వేయడంతో అధికారులు పాట ముందుకు సాగదని గ్రహించి వేలం పాట వాయిదా వేశారు.ఈ నేపథ్యంలోనే వేలం పాటలు జరగకుండా,ఎవరికి తెలియకుండా చేస్తున్నారని సమాచారాన్ని ఆళ్లగడ్డకు చెందిన కొందరు రాజకీయ నాయకుల చెవిలో వేసినట్లు సమాచారం.మున్సిపాలిటీలో చొచ్చుకొని పోవడానికి ఇదే మంచి అవకాశం అనే భావించినా ఆ ముగ్గురు రాజకీయ నాయకులు తమ అనుచరులతో రేపు జరగబోయే వేలం పాటల్లో డబ్బులు,సాల్వెంట్ సర్టిఫికెట్ సమర్పించి వేలం పాటల్లో పాల్గొనాలని నిచ్చయించుకున్నట్లు సమాచారం.వేలం పాటలు జరిగితే మున్సిపాలిటీకి ఆదాయంతో పాటు అభివృద్ధి చెందుతుంది అన్నది వాస్తవం.ఆళ్లగడ్డ ప్రాంతానికి చెందిన వారు వేలం పాటల్లో పాల్గొంటే వారు తప్పకుండా పన్నులు వసూళ్లు చేసుకొని మున్సిపాలిటీకి కట్టే డబ్బు చెల్లిస్తారని ఆశిస్తున్నారు.కొన్నేళ్లుగా సిండికేట్ గా మారి నంద్యాల అభివృద్ధికి చెక్ పెడుతున్న సిండికేట్ కు భారీ చెక్ పెట్టనున్నట్టు తెలుస్తోంది.మరో వైపు మార్కెట్ వేలం పాటల్లో ఆళ్లగడ్డకు చెందిన నాయకుల అనుచరులు పాల్గొంటారా లేదా అన్న టెన్షన్ అన్ని వర్గాల్లో మొదలైంది.ప్రధానంగా మార్కెట్ వేలం పాటలు జరగకుండా సిండికేట్ కావాలని వెనకుండి నడిపిస్తున్న నాయకులు ఏ విధంగా పావులు కదుపుతారో వేచి చూద్దాం.